నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం | అక్టోబర్ 28.2024 | www.navatelangana.com

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-నిడమనూరు



ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ ఉద్యమ కారుల ఐక్యవేదిక మండల నాయకులు పగిళ్ల సైదులు కోరారు. ఆదివారం మండలంలోని శాఖపురం గ్రామంలోని సాయి ఫాంక్షన్ హాల్లో ఉద్యమ కారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ ని ఏర్పాటు చేయాలనీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్పష్టమైన ప్రకటన చేయాలనీ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఉద్యమ కారులకు పది శాతం వాటా కల్పించాలని అమర వీరుల కుటుంబాలను ఆదుకొని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారులు అన్నీబోయిన కొండల్ కొండేటి క్రిష్ణ ఉన్నం ఈశ్వర్ మాతంగి రవి ధన్ పాల్ రెడ్డి నల్లగంతుల గిరి మాతంగి గోవింద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ సభ్యురాలు పోచమ్మ మృతి

- నివాళులర్పించిన జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్‌కు చెందిన సీపీఐ(ఎం) సీనియర్ సభ్యురాలు పర్వతం పోచమ్మ (82) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సందర్శించి పూలమాలలు, పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం పోచమ్మ విశేష కృషి చేశారన్నారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు దేశిరం నాయక్, మేకల నిరంజన్ మనర్, కుంచెం ఎల్లయ్య కోటయ్య, వెంకటయ్య,జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రమణయ్య ఆశయ సాధన కోసం కృషి చేస్తాం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



రమణయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటని రమణయ్య ఆశయసాధన కోసం కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం గంగన్నపాలెం గ్రామంలో గంటేకంపు రమణయ్య సంతాప సభ సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమణయ్య పేద ప్రజల కోసం దున్నేవాడికి భూమి కావాలని, పేద ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తిని అన్నారు. రమణయ్య ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలని పాలకుల మీద అనేక పోరాటాలు చేశామన్నారు. ఆ పోరాటాన్ని మనందరం తన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. మండలంలో అనేక పోరాటాలు ముందుండి నడిపిన రమణ లేకపోవడం పార్టీకి, వారి కుటుంబానికి తీరనిలోటన్నారు. సంతాప సభ అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మన్నెం భిక్షం అధ్యక్షతన జరిగిన సంతాపసభలో సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి గండమళ్ళ రాములు, రమణయ్య సోదరుడు గంటెకంపు శ్రీను, సీపీఐ(ఎం) నాయకులు పుల్లెంలశ్రీకర్, జంజరాల సైదులు, గాదె నర్సింహ, బోల్లు రవిందర్, బోట్లు శివకుమార్, పాపయ్య, వేణు, రామకృష్ణ, రవి, చంద్రకళ, లింగయ్య, సైదులు, శివ, వెంకటయ్య ఈస్తారి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని శ్రీనివాస నగర్ గ్రామంలో ఎంజెపిటి బాలికల పాఠశాలలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడలు ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు ఇలాంటి క్రీడలు నిర్వహించడం వలన వారిలో శారీరక నైపుణ్యంతో పాటు మానసిక నైపుణ్యం కూడా పెరుగుతుందని అన్నారు. అలాగే బాలికలను ఇలాంటి క్రీడల్లో ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు ... మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని వారు సంకల్పిస్తే ఏదైనా సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల వైపు పోరాడేది ఎర్రజెండా

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉధృతపోరాటాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని, అందుకు సీపీఐ(ఎం) కార్యకర్తలు తమ చివరి శ్వాసవరకు దోపిడీ పీడన నుంచి పీడిత ప్రజలను విముక్తి చేసేంత వరకు పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి ఆ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో పార్టీ మూడో మహాసభలు ఘనంగా నిర్వహించారు. మహాసభల సందర్భంగా అమరుల చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రజా సమస్యల పరిష్కరించకుండా ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని, కులమత ప్రాంతాలతో సంబంధం లేకుండా అణగారిన వర్గాలను దోపిడీ పీడన నుంచి విముక్తి చేయడానికి ప్రతి సీపీఐ(ఎం) కార్యకర్త తన చివరి శ్వాస వరకు పోరాడాలన్నారు. గత దశాబ్దకాలంలో బీజేపీ పాలనలో చట్టబద్ధ, రాజ్యాంగబద్ధ సంస్థలు నిర్వీర్యమయ్యాయని, అన్ని వ్యవస్థల్లోకి రాజకీయ జోక్యం పెరిగి విజ్ఞాన శాస్త్రం వెనక్కు వెళ్తుందన్నరు. ఈ మహాసభలలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వనమాల కామేశ్వర్ బచ్చనబోయిన శివ, గుండెబోయిన మల్లయ్య, ముడుసులాలయ్య, తగుల్లాఈదయ్య, సర్వయ్య, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కార్యకర్తలు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం హిల్ కాలనీ, పైలాన్ కాలనీ ఆపార్టీ గ్రామ శాఖ ఏడవ మహాసభ దొంతాల నాగర్జున అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం జమిలి ఎన్నికలు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని ఇది ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రయివేటీకరణ విధానాలు అనుసరిస్తూ ప్రభుత్వరంగ సంస్థలైన రైల్వే, బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, గనులు, భూములు, అడవులు సహజ వనరుల మొత్తాన్ని స్వదేశీ విదేశీ పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామ్య యుతంగా పాలన చేయవలసిన ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్యన విద్వేషాలు రెచ్చగొడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇంతవరకు మహాలక్ష్మీ తప్ప ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలనికోరారు. లేకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకరినొకరు తిట్టుకొని ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. నాగార్జునసాగర్‌లో కరెంటు, మంచినీళ్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్టీ మండల జిల్లా మహాసభల్లో ప్రజా సమస్యలపై తీర్మానాలు చేసి పోరాటాలు రూపకల్ప చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, సీనియర్ నాయకులు ఎస్ కె బషీర్, గోవిందు, కృష్ణ, ఆనంద్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి



- వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య అన్నారు. ఆదివారం విహెచ్పిఎస్ మిర్యాలగూడ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం స్థానికంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వెంకన్నయాదవ్, యండి.అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య హాజరై సంపూర్ణ మద్దతు ప్రకట ప్రకటించి మాట్లాడారు. వికలాంగులకు 6016 రూపాయ ల పింఛను ఇవ్వాలని అయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా కొత్త వెంకన్న యాదవ్ మాట్లాడుతూ వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగాలు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. అదేవిధంగా యండి.అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ 2016 చట్టం అమలు చేయాలని, వివాహ ప్రోత్సాహక బహుమతి ఐదు లక్షలు పెంచాలని. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, 40 శాతం ఉన్న వికలాంగులకు మోటార్ సైకిల్ ఇవ్వాలని, బ్యాంకు కాన్సెప్ట్ లేకుండా ఐదు లక్షలు ఇవ్వాలని, ప్రైవేట్ సంస్థల్లో వికలాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేక నాగరాజు, పాల్వాయి సుధాకర్, మహిళా అధ్యక్షురాలు చైతన్య రెడ్డి, దర్శనం సైదులు, తాళ్లపల్లి సురేష్, మదన్ మోహన్ నాయక్, రాచూరి సైదులు, జోరిగే గంగాధర్, సుధాకర్, సురేష్, పరమేశ్వరి, తగుళ్ల వెంకన్న, నగేష్, సాజిద్, పి.జగదీష్,, కనకం శ్రీను, ఖమర్జ బేగం, జమీల బేగం, సత్యనారాయణ, నజీరుద్దీన్ బాబా, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల మూడు డీఏలు విడుదల చేయాలి

- బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉద్యోగులకు మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా కనీసం మూడు డీఏలు విడుదల చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. ఉద్యోగుల కు డీ ఏ, పి ఆర్సి ఇవ్వాల్సి వచ్చిన ప్రతి సారి ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు గుర్తుకురావడం శోచనీయం అన్నారు.సమస్యల పరిష్కరించక పోతే ఉద్యమిస్తామని అన్నరు. గ్రూప్-1 మెయిన్ అభ్యర్థులకు తీరని అన్యాయం చేసే జీవో నంబర్ 29ని తక్షణమే రద్దు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రూప్-1 ఓపెన్ క్యాటగిరీ పోస్టులకు 1:50 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థుల జాబితాలో ఎంత మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగుల వర్గాలకు చెందిన వారు ఉన్నారో ప్రభుత్వం బయటపెట్టాలని నిలదీశారు. జీవో నంబర్ 55 అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీసీల కు నష్టం కలిగిస్తున్న డబ్ల్యూ ఏస్ రిజర్వేషన్ల పై సమీక్ష చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నె ఆనంద్ కుమార్,ఉపాధ్యక్షులు కోటేశ్వర చారి, డిఎట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ తమ హక్కుల కోసం పోరాడాలి

నవతెలంగాణ-నకిరేకల్



టీఎన్జీవోస్ తమ హక్కుల కోసం పోరాడాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, జిల్లా కార్యదర్శి జె. శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలో టీఎన్జీవోస్ నకిరేకల్ యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఏ నరేష్, కార్యదర్శిగా కె.యాదగిరి, కోశాధికారిగా సౌజన్య ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా యూనిట్ సభ్యులు అసోసియేటెడ్ ప్రెసిడెంట్ డీఐ రాజు, నల్గొండ అర్బన్ యూనిట్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ దశరథ, టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ గామయ్య, వెంకటిరెడ్డి, శ్రీను, దుర్గయ్య, అజీమ్, రాజశేఖర్, జానీ, జహంగీర్, ఖాశీం, రామచంద్రయ్య పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యత

- ఎస్సై సతీష్ రెడ్డి

నవతెలంగాణ-హాలియా



మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యత సాధించవచ్చు అని హాలియా ఎస్సై సతీష్ రెడ్డి అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని టైం స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థిని, విద్యార్థులు పర్యావరణ సంరక్షణ మొక్కలు పెంపకంపై ర్యాలీ నిర్వహించి అవగాహనా సదస్సును ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణ లో భాగస్వామ్యులు కావాలన్నారు. మీరు నాటిన ప్రతి మొక్క భవిష్యత్తు తరాలకు ఎంతో మేలు చేస్తుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ వైస్‌ఎంపీపీ కల్లూరి యాదగిరి పిలుపునిచ్చారు. ఆదివారం నార్కట్‌పల్లి 18వ పట్టణ మహాసభ సీపీఐ(ఎం) ఆఫీసులో కొప్పు శ్రవణ్ అధ్యక్షతన నిర్వహించారు. శాఖ మహాసభను పురస్కరించుకుని సీనియర్ నాయకులు మిర్యాల రాములు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుపాలన, ప్రజాపాలన అని చెప్పుకునే ప్రభుత్వం ఇంతవరకు రైతు రుణమాఫీ,రైతు భరోసా ఇవ్వలేదన్నారు. గృహలక్ష్మి, గృహ జ్యోతి, అందరికి అందడం లేదని బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు తొందరగా పూర్తి చేసి ప్రాజెక్టు నుంచి నార్కట్ పల్లి పెద్ద చెరువులోకి నీరు అందించాలన్నారు. నార్కట్‌పల్లి పట్టణంలో ఉన్న పరిశ్రమలలో 80 శాతం స్థానిక ఉన్న యువతకు అవకాశం కల్పించాలని, నార్కట్‌పల్లి టౌన్‌లో నిర్మాణంలో ఉన్న రోడ్డును తొందరగా పూర్తి చేసి చిరువ్యాపారులను ఆదుకోవాలని మార్కెట్‌యార్డ్ ఏర్పాటు చేయాలని ఈ మహాసభ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చింతపల్లిబయన్న, దండురవి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరిశంకర్, అర్ధం శ్రీను,ఆమనగంటి నరేష్, కృష్ణ, వేణు, దుర్గయ్య, మాశంపల్లి సైదులు, మంద మారయ్య, పల్లె అశోక్, సుగ్రీవులు శాఖ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపని ప్రభుత్వం

- బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్‌నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపని ప్రభుత్వం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ తెలిపారు. ఆదివారం మిర్యాలగూడలో విలేఖర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన జీవో 317 వల్ల నష్టపోయిన ఉద్యోగ, ఉపాద్యాయులు ఇప్పటికి వారి జిల్లాలకు పంపలేదని చెప్పారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విదానాన్ని తీసుకువస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి నేటికీ అమలు చేయలేదని చెప్పారు గత ప్రభుత్వ హాయంలో 2022 జూలై నుండి ఇవ్వాల్సిన డిఎ విషయంలోనూ దాటవేత ధోరణి సరైంది కాదన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి డిఎ, ఇతర సమస్యలు పరిష్కారిస్తామని హాని ఇచ్చి అమలు పరచక పోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం మక్ల, జామ్లు, శ్రీను, రమేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కందికంటి అంజయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కందికంటి అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఆదివారం మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు ఆ కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకున్న పరిజ్ఞానంతో నిరంతరం తన ఆలోచనలతో తమకు వెన్నుదండిగా నిలిచిన అంజన్న దూరం అవడం తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్స్ బచ్చుపల్లి భుజంగారావు, గోద్దేటి సైదులు, మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను, ఎస్ఎంసీ చైర్మెన్ గుణగంటి సురేష్, నాయకులు పూల శ్రీకాంత్, గుండాల సోమయ్య, బుల్లెద్దు లక్ష్మయ్య, కందికంటి లింగయ్య, గాదరి రాఘవులు, కొప్పుల వెంకన్న, కందికంటి అంజయ్య తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నెలికంటి రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నర్సింహాగౌడ్ పాల్గొని చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియచేసి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రకమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ ,పాలసంఘం చైర్మెన్ మారగోని యాదయ్య, ఏనుగు పద్మారెడ్డి, కాటం సత్తయ్య, ఆరూరినర్సింహ, కద్దూరి అంజిరెడ్డి, సుర్కంటి శంకర్‌రెడ్డి, అంశల శ్రవణ్‌కుమార్, ముడుపు యాదిరెడ్డి, కూరాకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన మొగిలి యాదయ్య కుమార్తె వివాహనికి ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై నూతన వధూవరులను ఆశీర్వది ంచారు. నోముల గ్రామానికి చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హజరై చిన్నారిని ఆశీర్వదించారు. కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన రాచకొండ కిష్టయ్య కుమార్తె వివాహనికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నకిరేకల్ పట్టణానికి చెందిన బుద్దె వెంకటేశ్వరరావు మనవరాలి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. నకిరేకల్ పట్టణానికి చెందిన చౌవుగోని నాగరాజు కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హజరై చిన్నారులను ఆశీర్వదించారు.

పెంటమ్మ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నార్కట్‌పల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చినేటి సత్తయ్య తల్లి చినీటి పెంటమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డిఆదివారం హాజరై పెంటమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ వైస్‌చైర్మెన్ బండ జగన్మోహన్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ కనుకు అంజయ్య ,మాజీ సర్పంచ్ ఈద మాధవినర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ పట్టణంలో బీజేపీ సభ్యత్వ నమోదుకు ఇచ్చిన పిలుపు మేరకు నూటికి నూరు శాతం సభ్యత్వం పూర్తి చేసినందుకుగాను ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి బీజేపీ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్‌ను పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం క్రియాశీలక, సాధారణ సభ్యత్వ నమోదును ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, చండూరు మండలఅధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, తడకమల్ల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి పర్సనబోయిన శ్రీను, ఎస్సీ మూర్చ మున్సిపల్ అధ్యక్షుడు ఇరిగికుమార్, రామ్ శెట్టి కిరణ్, చిట్టిపూలు వెంకటేశం, బోయపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం తాటికల్ గ్రామ శివారులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌కుమార్ యాదవ్, నకిరేకల్ మండల ఉపాధ్యక్షులు ఏకుల గణేష్, శ్రీను, సింగరి శివ, సాయి, చింటు, వినయ్ పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం

నవతెలంగాణ-చండూరు

మండల ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 3న ఆదిభట్లలో జరిగే కార్యకర్తల మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు నేరెళ్ల లింగాయాస్ కోరారు. ఆదివారం మండలంలోని దోనిపాముల, తుమ్మలపల్లి గ్రామాల్లో సభ విజయవంతం కోసం కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. మహా సమ్మేళనం అనంతరం భారీ సమాజిక పోరాటానికి పార్టీ సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పీ మండలనాయకులు రాజేష్, సుమన్, వెంకటేష్, రాజ్‌కుమార్, ప్రశాంత్, నర్సింహ, రవి, గణేష్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సువర్చల హనుమత్ కల్యాణం

నవతెలంగాణ-నకిరేకల్

సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిర ఆవరణలో దేవాతామూర్తుల కల్యాణంలో భాగంగా ఆదివారం శ్రీ సువర్చల హనుమత్ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మందిరం అద్యక్షుడు గర్రె శ్రీనివాస్, సత్యసాయి సేవా సమితి రాష్ట్ర అద్యక్షుడు పి.వెంకట్రావ్, పుట్ట పర్తి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్,పెదపాడుకు చెందిన కరెడ్ల సూర్యనారయణ, శిష్ట చంద్రశేఖర్, ప్రోగాం కోఆర్డినేటర్ జంధ్యాల గౌరీ నాధశాస్త్రీ, సత్యసాయి సేవా సమితి జిల్లా అద్యక్షుడు దేవరశెట్టి శ్రీనివాస్, మిట్టపల్లి యాదగిరి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | అక్టోబర్ 28, 2024 | www.navatelangana.com



ప్రజలు ఐకమత్యంగా వుండాలి

- మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి

నవతెలంగాణ-మునగాల

గ్రామ ప్రజలు కులాలు మతాలకు అతీతంగా కలిసి మెలసి ఐక మ త్యంగా వుండాలని మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన స్వగ్రామమైన మాధవరంలో ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ నాంచారమ్మ తల్లి మరియు శ్రీ పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో డిసిపి సతీమణి కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామంలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని సూచించారు. గ్రామాభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. అంతకు దేవాలయంలో ఆయన పూ జలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కా ర్యక్రమంలో సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు ఆరె రామ కృష్ణా రెడ్డి, ఏకలవ్య సంఘం అధ్యక్షులు కుంభం బిక్షం, ప్రధాన కార్యదర్శి కుంభం వీర కర్ణ,కమిటీ స భ్యులు కుంభం గోవిందు,కుంభం వెంకన్న, నల్గొండ సాలయ్య, నల్లగొండ నాగమణి, నల్లగొండ పిచ్చమ్మ, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-అర్వపల్లి



విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. అర్వపల్లి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ శివారులో జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రూపాని వెంకన్న వరి కోత యంత్రమును(హార్వెస్టర్) ట్రాక్టర్‌లో తీసుకువస్తుండగా మార్గమధ్యంలో 11 కెవి విద్యుత్ వైర్లు తాకడంతో హార్వెస్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్ దేవుడి దీపక్ మహానంద ఒరిస్సా రాష్ట్రంలోని బాపనపల్లి గ్రామానికి చెందినవాడు. హార్వెస్టర్ డ్రైవర్ కావడంతో బ్రతుకుతెరువు కోసం వచ్చి తన ప్రాణాలను కోల్పోయాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు సూర్యాపేటలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ప్రపంచమంతా కమ్యూనిస్టుల వైపు చూస్తోంది

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి

దోపిడీకి వ్యతిరేకంగా కష్టజీవులకు అండగా కార్మిక వర్గ శ్రేయస్సుకోసం పోరాడుతున్న కమ్యూనిస్టుల వైపు ప్రపంచమంతా చూస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఆ పార్టీ 8వ మండల మహాసభకు హాజరై ఆయన మాట్లాడారు. ప్రపంచంలో కమ్యూనిస్టు దేశాలు కులమత బేధాలు లేకుండా సంపదను సమానంగా అందిస్తూ తీవ్రవాదానికి తావు లేకుండా ప్రజాపాలనను కొనసాగిస్తున్నాయని అన్నారు. అమెరికా లాంటి సామ్రాజ్యవాద దేశాలు తమ గుత్తాధిపత్యం కోసం చిన్న చిన్న దేశాలను రెచ్చగొడుతూ వాటి మధ్య యుద్ధాలను తీసుకొస్తుందన్నారు . ఇజ్రాయిల్ దేశం లేబనాన్ ఇరాన్ లాంటి దేశాల మీద దాడి చేయడం చేత లక్షల మంది ప్రాణాలను కోల్పోయారన్నారు. సామ్రాజ్యవాద దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని అన్నారు. మధ్యతరగతి వర్గాల కుటుంబాలు



ఉపాధి లేక బతుకులు బజారుపాలయ్యాయని అన్నారు. మతం పేరుతో ఈ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వివిధ రాష్ట్రాల ప్రజల తీర్పుతో గెలిచిన ముఖ్యమంత్రులను ఈడీ, సీబీఐ దాడులతో బెదిరించి గద్దె దింపుతుందని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే సీపీఐ(ఎం) పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తుందని అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రజా పోరాటాల తో ప్రజల మన్నలను పొంది ప్రజల మద్దతుతో పెద్ద ఎత్తున రైతు పోరాటాలు కూలిపోరాటాలు చేస్తుందని అన్నారు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అర్హత కలిగిన వారికి అందించాలని సిపిఎం పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు యాక లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, బుర్ర శ్రీనివాసు, కందాల శంకర్ రెడ్డి, మండల కార్యదర్శి వజ్జే శ్రీను, కడియం కుమార్, అయిలయ్య, శివ, వెంకన్న, అబ్బులు, దేవరకొండ యాదగిరి, రాజయ్య, సైదులు, మద్ది లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక

- రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఎన్నికలు ఆదివారం హైదరాబాదులో కాసాని కృష్ణ అకాడమీలో నిర్వహించారు. ఎన్నికలను ఐఏఎస్ అధికారి లీగల్ అడ్వైజర్ ఆల్ ఇండియా కబడ్డీ ఫెడరేషన్ గెహ్లోట్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షునిగా కాసాని వీరేష్ ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శిగా మహేందర్ రెడ్డి లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సూర్యాపేట జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు మాజీ మంత్రి ,ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీష్ రెడ్డి కి ఒలంపిక్స్ రాష్ట్ర సెక్రెటరీ జగదీష్ యాదవ్,కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎక్స్ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

సంతు సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య

నవతెలంగాణ-తుంగతుర్తి



సంతు సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి మండల కేంద్రంలో భూమి కేటాయించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఈ మేరకు కెసిఆర్ ప్రభుత్వంలో నాటి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ భవన నిర్మాణానికి రూ.1.5 కోట్లతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అయినప్పటికీ స్థలం కేటాయించడంలో నిర్లక్ష్యం వహించడం వలన బంజారా భవన్ నిర్మాణం ప్రారంభం కాలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం భవన నిర్మాణానికి స్థలం కేటాయించే విధంగా రెవిన్యూ అధికారులను ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,గిరిజన మాజీ ప్రజా ప్రతినిధులు గుగులోత్ వెంకన్న నాయక్,ఈరోజి నాయక్,నరేష్ నాయక్,యాకు నాయక్,పుణ్యా నాయక్,శంకర్ నాయక్,పులాని పార్టీ కార్యకర్తలు మట్టపల్లి వెంకట్, చింతకుంట్ల మనోజ్, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.



రైతు ఆత్మీయ సమ్మేళన సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-నాగారం

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మానాయకుంట వద్ద మూసీనది ప్రక్షాళన కార్యక్రమంతో ఏర్పాటు చేసిన రైతు ఆత్మీయ సమ్మేళనం సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఏవి కూడా మూసీ ప్రక్షాళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశంతో మూసీనది ప్రక్షాళన చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వడమే లక్ష్యంతో ముందుకెళ్లతున్నందున ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, ఈ సభను విజయవంతం చేయాలని అన్నారు. సభకు తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఆకుల బుచ్చిబాబు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్యయాదవ్, కాంగ్రెస్ మండల నాయకులు చింతా రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, పానుగంటి నరసింహారెడ్డి, కన్నబోయిన వెంకట బిక్షం, వెలమకంటి సోమన్న, నాతి వీరమల్లు, పంది శ్రీను, యారాల ఇంద్రసేన రెడ్డి, అలకుంట్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజల గుండెల్లో పొంగులేటి మొదటి బాంబు

- రూరల్ రోడ్లన్నీ బడాబాబులకు కట్టబెట్టే కుట్ర
- రోడ్లతో పాటు విద్యుత్‌ని కూడా కార్పొరేట్లకు చేర్చే కుట్ర
- మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



కొరియా నుంచి వచ్చిన మంత్రి పొంగులేటి అన్నట్టుగానే మొదటి బాంబును గ్రామీణ ప్రజల గుండెల్లో దించాడని.. రూరల్ ప్రాంత రోడ్లన్నీ బడాబాబులకు కట్టబెట్టే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతుందని మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి కూడా చంద్రబాబు విధానాలే పాటిస్తున్నారు తప్ప అభివృద్ధి గురించి ఆలోచన చేసే సోయిలేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని ప్రాంతాలకు రోడ్లు, విద్యుత్ ఇచ్చామని.. 60 ఏండ్ల నిర్లక్ష్యాన్ని ఎండగట్టి.. కేవలం పదేండ్లలో అద్భుత ప్రగతి సాధించిన ఘనత బీఆర్‌యస్ పార్టీదే అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచి వారిపై బాంబులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ మరోమారు తన విషబుద్ధిని ప్రదర్శించిందన్నారు. ఈ నిర్ణయంతో అన్ని రంగాల ప్రజలతో పాటు ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారబోతుందన్నారు. క్యాబినెట్ నిర్ణయం ప్రకారం ప్రయివేట్ కాంట్రాక్టర్లకు కట్టబెడితే ప్రజల పై మరింత భారం మోపినట్లయిద్దన్నారు. క్యాబినెట్ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని బి.ఆర్.యస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని దోచి బడాబాబులకు కట్టబెటాలని చూస్తున్న కాంగ్రెస్ కుట్రలను అడుగడుగునా ఎండగడతామన్నారు. ప్రజల బతుకుల్లో చీకటి నింపే దుర్మార్గ ఆలోచన చేస్తున్న కాంగ్రెస్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తమ హయాంలోనే గ్రామాల నుండి పట్టణాలకు, పట్టణాల నుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాలనుంచి రాజధానికి అనువైన కనెక్టింగ్ రోడ్లు వేశామన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే మూసీ దోపిడీ కుట్ర జరిగిందని.. ఇప్పుడు రోడ్ల పై పడ్డారని.. రోడ్ల లానే విద్యుత్ ని కూడా కార్పొరేట్ల చేతుల్లో పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆర్టీసీ తో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆటో సోదరుల జీవితాలు మరింత దుర్భరంగా మారతాయన్నారు. రాష్ట్రం పెట్టుబడి దారుల చేతుల్లోకి వెళ్తుందని.. ముందు ముందు ప్రపంచ బ్యాంకుకి అప్పగిస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఇళ్ల నుండి బయటకు వెళ్తే ఇక పై టాక్సులు కట్టాల్సిన దుస్థితి తెచ్చేందుకు కాంగ్రెస్ ఆలోచన చేస్తుందని.. ఏ ప్రాతిపదికన రోడ్లు కేటాయిస్తారో పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇదే విధానం కొనసాగితే ఇక ఒక్కో జిల్లా ఒక కాంట్రాక్టర్ చేతుల్లోకి వెళ్తుందని దీని తమ పార్టీగా అడ్డుకుంతుందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాడతామన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న కాంగ్రెస్ కుట్రపూరిత నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు.

మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని మాచారం గ్రామంలో చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ అంగోతు యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం మాచారం గ్రామానికి చెందిన శనగాని సైదులు వద్ద అదే గ్రామానికి బొల్లక సైదమ్మ గతంలో రూ.50 వేలను అప్పుగా తీసుకున్నారు. అయితే వాటిని తిరిగి ఇవ్వమని తన భర్త అయిన బొల్లక జానయ్యకు ఇచ్చి అతనికి తోడుగా యగ్గడి శ్రీనివాస్ ను ఇచ్చి పంపగా, అట్టి డబ్బులను శనగాని సైదులు కు ఇవ్వక పోవడంతో శనివారం బొలక సైదమ్మ, బొలక రామయ్య, బొలక సైదులు, బొలక కొమ్మలయ్య మరియు బొలక బక్కయ్యలు కలిసి యగ్గడి శ్రీనివాస్‌ను పిలిచి శనగాని సైదులుకు ఇవ్వకుండా రూ.50 వేలు ఏమి చేశారని అడిగి అందరి సమక్షంలో అడగడంతో యగ్గడి శ్రీనువాస్ తీవ్ర మనస్తాపం చెంది ఆదివారం వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళి తన తమ్ముడి పత్తి చేనులో ఉరి వేసుకొని మరణించాడు. మృతుని భార్య జానకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు వివాహమైన కుమార్తెలు ఉన్నారు.



ఆటో డ్రైవర్లకు హెచ్చరికలు

- పరిమితికి మించి ప్రయాణికులను, కూలీలను ఎక్కిస్తే చర్యలు: ఎస్ఐ

నవతెలంగాణ-మునగాల

రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో.. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను, కూలీలను ఎక్కిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం మండల పరిధిలోని బరాఖత్ గూడెంలో సమీపంలో 65జాతీయ రహదారిపై మునగాల పోలీసులు వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేస్తున్న 9 ఆటోలకు చలానా విధించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేస్తున్న కూలీలకు ఎస్ఐ తగు సూచనలు చేశారు. అధిక ఆదాయానికి ఆశించి ప్రమాదాలకు కారణమౌతున్న డ్రైవర్లను ఎస్ఐ హెచ్చరించారు. పరిమికి మించి ఆటోల్లో ప్రయాణీకులను కూలీలను ఎక్కిస్తే చర్యలు తీసు కుంటామన్నారు. ఈ కార్యక్రమం స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వికాసతరంగిణి సేవలు అమోఘం

- సుధాకర్ పీవీసీ కంపెనీ చైర్మెన్ మీలా మహదేవ్



నవతెలంగాణ-సూర్యాపేట

పేద ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న వికాస తరంగిణి కృషి అమోఘం అని సుధాకర్ పివిసి కంపెనీ చైర్మెన్ మీలా మహదేవ్ అన్నారు. చిన్న జీయర్ స్వామి పుట్టినరోజుతో పాటు దీపావళి పండుగను పురస్కరించుకుని ఆదివారం స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సుమారు 800 మందికి పైగా పేద ప్రజలకు నూతన వస్త్రాలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పేద ప్రజలు పండుగ సందర్భంగా వస్త్రాలు కట్టుకోవాలని ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం శ్రీ చిన్న జీయర్ స్వామి వారి శిష్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. పండగ అంటే అందరూ సంతోషంగా ఉండాలనేది ప్రధాన ఉద్దేశం అని అందుకని శ్రీ జీయర్ స్వామి వారి ప్రవచనాలతో ఉత్తేజితులైన వారి శిష్యులు అందరూ కలిసి ఇలాంటి సేవలు చేయడం సమాజం హర్షిస్తుందని మీలా మహదేవ్ కొనియాడారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, టి ఎస్ వి సత్యనారాయణ లు మాట్లాడుతూ వికాస తరంగిణి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరిశెట్టి శ్రీనివాస్, శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం అర్చకులు మురళీధరాచార్యులు, సంకర్షణ ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు, బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, మాధవరావు, అరుణమ్మ, జ్ఞానకుమారి, మంజుల, భోనగిరి పద్మ, హైమావతి, శ్రీరంగంవల్లి, ఉల్లెందుల అరుణ, వెంపటి విజయ, కొత్తపేట మాధవి, ఉపేంద్ర, జ్యోతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు 5 డీఏలను విడుదల చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులకు వెంటనే ఐదు డీఏలను విడుదల చేయాలని ఎస్‌టియు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలు బాదులుగా ఒక్క డిఏను దీపావళి కానుకగా అనే ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. నూతన ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకొని గత పది నెలలుగా ఎదురుచూసిన ఉపాధ్యాయులకు కనీసం మూడు డిఏలైన ప్రకటిస్తారని అనుకున్న తీవ్ర నిరాశకు గురయ్యామన్నారు ఏ రాష్ట్రంలో కూడా ఐదు డిఏలు పెండింగ్లో లేవు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో కనీసం మూడు డిఏలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఒక డిఏను విడుదల చేయటం ఉపాధ్యాయులను మోసం చేయడమే అన్నారు. తక్షణమే పిఆర్సి డిమాండ్ తెప్పించుకొని అమలు చేయాలన్నారు 317 జీవోకు న్యాయం చేయాలన్నారు.



ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

- అనంతగిరి మండల నూతన అధ్యక్షుడిగా గరిడేపల్లి మురళి

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండల పలు పత్రిక విలేకరుల సమావేశంలో మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో అధ్యక్షుడిగా గరిడేపల్లి మురళి, గౌరవ అధ్యక్షుడిగా మట్టపల్లి ఉపేందర్, నకిరికంటి కరుణాకర్, గౌరవ సలహాదారులుగా నూకపంగు ఈదయ్య, తూనం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా హర్ష బాలు,గరిడేపల్లి రాము, ప్రధాన కార్యదర్శిగా భానోత్ సతీష్,కోశాధికారి మాతంగి వినయ్, సహాయ కార్యదర్శులుగా కొత్తపల్లి ఉపేందర్,అల్లు చలం,ప్రెస్ క్లబ్ ప్రోగ్రామ్స్ ఆర్గనైజర్ గరిడేపల్లి మణికంఠ తోపాటు ప్రెస్ క్లబ్ సభ్యులుగా దారెల్లి అనిల్, తూనం సాయి తేజ, బానోతు రవిచంద్ర, గరిడేపల్లి మణికంఠ, సిహెచ్ గోపి, బానోతు శ్రీరామ్,గరిడేపల్లి రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం సమిష్టిగా కలసిమెలసి ప్రెస్ క్లబ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దెందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ సెలక్షన్స్ ప్రారంభం

నవతెలంగాణ-కోదాడటౌన్



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు లామ్ దేవరాజ్‌లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని స్థానిక సీసీ రెడ్డి పాఠశాలలో కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ అండర్ 14, అండర్ 17బాల, బాలికల సెలక్షన్స్‌కు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాల్లో క్రీడ కోటాలో అవకాశాలు పొందవచ్చు అన్నారు. నవంబర్‌లో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఇక్కడ ఎంపికైన విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలవాలన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 104 మంది విద్యార్థులు ఈ సెలక్షన్స్‌లో పాల్గొనగా 56 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు లామ్ దేవరాజు,ప్రధానోపాధ్యాయులు యాన్ జ్యోతి,ఆజాం బాబా,వినయ్ భాస్కర్, గోపికృష్ణ, డివిజి కళ్యాణ్, అర్జున్, కుమార్, విజయ్, ప్రభాస్,సాయి, వేణు, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టివేత



నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని తాళ్ల సింగారం శివారులో గల పాలేరు వాగులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై మహేంద్రనాథ్ ఆదివారం తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన రాజలింగం , జటంగి బుచ్చిబాబు ల ట్రాక్టర్ల పై ఇసుకను తరలిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు వెళ్లి పట్టుకున్నట్లు తెలిపారు వీరిద్దరిపై పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన మానక ఎల్లయ్య స్వామి మనమరాలు నిత్యశ్రీని తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి ఆశీర్వదించారు. ఆత్మకూర్ యస్ మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ దేవాలయం దగ్గర ఎల్లయ్య స్వామి- పద్మల కూతురు అల్లుడు శాగంటి యమున-రాజుల కుమార్తె నిత్యశ్రీ డోలారోహన మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎడ్ల గంగా భవాని వీరమల్లు యాదవ్, నాయకులు గట్టు శ్రీను, దరావత్ వెంకన్న నాయక్, రమణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అరవింద్ రెడ్డి, ధర్మ, నాగయ్య లక్ష్మీ నర్సు ఏడుకొండలు, మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి



తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశానుసారం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పు కోసం తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్ ఉపాధ్యక్షులు గంట సందీప్ మాలమహానాడు నాయకులు మద్దెల ప్రభుదాస్, గంట సాల్మన్, గంట యాకూబ్, ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో నూతనంగా మాల మహానాడు కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు గండమల్ల అనంతం, భాషమల్ల పద్మారావు,గ్రామ శాఖ అధ్యక్షులు భాష మల్ల మల్లయ్య,ఉపాధ్యక్షులు గండమల్ల రంజిత్ ,ప్రధాన కార్యదర్శి గండమల్ల అనిల్,కార్యదర్శి భాష మల్ల వెంకటేష్,కోశాధికారి భాష మల్ల రాజు , కార్యవర్గ సభ్యులు భాష మల్ల ఇమ్మయ్య, వెంకన్న ఉమేష్, భాస్కర్, సుందరయ్య, అమృతి, మాల మహానాడు నాయకులు, గంట కిరణ్, జానీ, శ్రీను, ముత్తయ్య, చంద్రశేఖర్, మాల మహానాడు మహిళా నాయకురాలు , మేకల శోభ, భాష మల్ల శాంత, హేమలత పాల్గొన్నారు.

డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం కృషి



- మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మెన్ బండ్రు శోభారాణి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డ్రగ్స్,మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి ఆదివారం తెలిపారు. రాష్ట్రంలో రేవ్ పార్టీల పేరుతో అసాంఘీక కలాపాలు జరుగుతున్నాయన్నారు.జన్వాడలో ఉన్న కేటీఆర్ బావమరిది ఫార్మ్ హౌస్‌లో ఇండియన్ బాటిల్స్, ఫారిన్ బాటిల్స్ లభ్యమయ్యాయని పేర్కొన్నారు.రేవ్ పార్టీలో 14 మంది మహిళలు,21 మంది పురుషులు పాల్గొన్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి రేవ్ పార్టీలను ప్రోత్సహించే పార్టీ బీఆర్ఎస్ అని ఆరోపించారు.నిన్న జరిగిన రేవ్ పార్టీలో కేటీఆర్ ఉన్నాడో లేడో మీడియా ముందుకొచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. రేవ్ పార్టీలపై, ఫామ్ హౌస్‌లపై పోలీసులు దృష్టి సారించి అసాంఘీక కలాపాలు జరగకుండా చూడాలన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామారం మండలంలోని తుముకుంట గ్రామానికి చెందిన తంబలి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని ఆదివారం కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మన్నెం నరేందర్‌రెడ్డి పరామర్శించి తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు మేకల శ్రీశైలం, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్‌పాషా, పులి శ్రీరాములు, మేకల వెంకటేష్,రాంరెడ్డి, సలీం, ఓదయ్య ,సురేష్ , బాలకృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రానికి చెందిన మెరుగు శ్రీను ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబానికి ఆదివారం రేగు సిద్దులు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంట సత్యం, చల్మల్లపల్లి లక్ష్మణ్, గర్దాసు శ్రీశైలం,నరేందర్, గుర్రంశ్రవణ్,మంకయ్య, శంకరయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేసిన కేదారిగౌడ్

నవతెలంగాణ-రాజాపేట



రాజాపేట పట్టణకేంద్రానికి చెందిన దోమల లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రోప్రైటర్ కాంగ్రెస్ నాయకులు కేదారిగౌడ్ 50 కేజీల బియ్యం ఆదివారం అందజేశారు. అంతకుముందు కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నవీన్, శ్రీశైలం, జంగయ్య, ఐలయ్య,సిద్ధులు,భరత్, రమేష్‌గౌడ్, రాజు, కృష్ణ, భరత్, అవినాష్, ప్రశాంత్, ప్రవీణ్, చింటూ, భాను, శివ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సాగునీరు తెస్తే కాంగ్రెస్‌ను స్వాగతిస్తాం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలానికి మూడు నెలల్లో సాగునీరు అందిస్తే అధికార కాంగ్రెస్‌ను స్వాగతిస్తామని లేకపోతే అఖిలపక్షం తో కలిసి రైతు ఉద్యమం చేపడతామని, బోనస్ అందిస్తూ ధాన్యం కొనుగోళ్ల వెంటనే ప్రారంభించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆ పార్టీ మండలఅధ్యక్షులు దాచేపల్లిరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేందుకు కార్యకర్తలు సమాయత్తం కావాలని కోరారు. సాగునీటి జలాలైన తపాసుపల్లి, గంధమల్ల ద్వారా ఆలేరు నియోజకవర్గంలో ఉన్న గొలుసుకట్టు చెరువులన్నింటిని వెంటనే నింపాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్‌గౌడ్, యాదగిరిగుట్ట మండలఅధ్యక్షులు కర్రె ప్రవీణ్, సత్యనారాయణ, కొక్కొండలక్ష్మీనారాయణ, భగవాన్‌రెడ్డి, బండి సిద్ధులు, బూరుగుశేఖర్‌రెడ్డి, బీరప్ప, శంకర్,లక్ష్మణ్, చంద్రమౌళి, వినోద్,శివ తదితరులు పాల్గొన్నారు.

నేడు తైబజార్ దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-భువనగిరి

తైబజర్ దరఖాస్తుల స్వీకరణ సోమవారం 28వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల వరకు పొడిగించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ తేదీ శనివారం ముగిసిందని పేర్కొన్నారు.నాల్గో శనివారం అయినందున బ్యాంకులకు సెలవు ఉందని పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం 4.00 గ.లకు పురపాలక సంఘ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందని తెలిపారు.

మూసీ సుందరీకరణ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ-అడ్డగూడూరు

మూసీ సుందరీకరణ పేరుతో ప్రజాదనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన బీఆర్ఎస్ నాయకులు చిప్పలపల్లి మహేందర్, పొన్నాల వెంకటేశ్వర్లుతో కలిసి మాట్లాడారు. 2014లో మూసీ రివర్ ఫ్రంట్ పేరుతో మూసీని సుందరీకరణ చేయాలని ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మూసీ ప్రక్షాళన చేయడం ప్రారంభించారన్నారు. కానీ మూసి ప్రక్షాళన చేయాలంటే రూ.30 వేల కోట్లయ్యే ఖర్చును కాంగ్రెస్ ప్రభుత్వం లక్షా 50వేల కోట్లరూపాయలకు పెంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేందుకు యత్నిస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో దర్శనాల అంజయ్య, పూలపల్లి జనార్దన్‌రెడ్డి, తీగల నర్సిరెడ్డి, ఎల్లాంల వీరస్వామి,గూడెపు పరమేష్, బాలెంలఅరవింద్, రవి, అయోధ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





మానాయికుంటకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మోత్కూర్

అడ్డగూడూరు మండలం మానాయకుంట గ్రామంలో మూసీ ప్రక్షాళన-మూసీపునర్జీవం కార్యక్రమానికి మోత్కూర్ మున్సిపాలిటీ పరిధితో పాటు మండలాల్లోని గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఆదివారం బయల్దేరారు.



కరాటే బెల్టుల ప్రదానోత్సవం

నవతెలంగాణ-మోత్కూర్

స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డు ఆధ్వర్యంలో ఆదివారం మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టులు కరాటే గ్రాండ్ మాస్టర్ పీ. బాలరాజు ప్రారంభించారు.కార్యక్రమానికి రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాచైర్మెన్ డాక్టర్ జి లక్ష్మీ నర్సింహారెడ్డి మాట్లాడారు.కరాటే నేర్చుకోవడం ద్వారా మంచి శారీరదారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందవచ్చన్నారు.అనంతరం బ్లాక్‌బెల్ట్ సాధించిన విద్యార్థులకు బ్లాక్‌బెల్ట్ సర్టిఫికెట్స్ అందించారు.బ్లాక్ బెల్ట్ సాధించిన వారిలో విద్యార్థులు. మన్నె సాయికుమార్, మన్నే సిరివెన్నెల, చందా, వీణ, బైరురేణు, బైరు శ్రీమాన్, కే.వినయ్‌లు బ్లాక్‌బెల్టులు సాధించారు. ఎండి ఇషాన్, బ్రౌన్‌బెల్ట్ ఎం.విమల, ఎం.అద్వైత, ఎం.అక్షిత, పర్పుల్ బెల్ట్ సాధించారన్నారు. ఎస్.సాక్షిపి.సంజయ్‌తేజ, పి.విశ్వసాయి, సాయి సుజత్ చంద్ర బ్లూ బెల్టులు సాధించారు. ఎన్.సోనాక్షిపి.అర్జున్ ఆరెంజ్ బెల్ట్ సాధించారన్నారు.ఎండి జోహెన్,ఆర్.యశశ్రీ గ్రీన్ బెల్టులు సాధించారని తెలిపారు. బి.శ్రీరామ్, బి.లలిత, కె.శివ,గణేష్, డి.శ్రీనిత, బి.శివకృష్ణ, పి.ఆరుష్, కె.వాసవిక్, కె.శ్రేయాన్స్, ఎం.హర్షవర్ధన్, పి.ప్రదీప్‌కుమార్, ఎస్.ప్రణీత్‌లు ఎల్లో బెల్టులు సాధించారన్నారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సీనియర్ కరాటే మాస్టర్ అనెపు వెంకట్ సీనియర్ స్టూడెంట్స్ కనుకురాజు,బుర్ర సంతు,పురుగుల శ్రీను, ఊరమచ్చగిరి పాల్గొన్నారు.

గుండాల మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-గుండాల

మండల ప్రజల ఓట్లు వేయించుకొని చట్టసభలకు ఎంపికైన ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంత అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.ఆదివారం సీపీఐ(ఎం) గుండాల మండల ఆరవ మహాసభలలో ఆయన మాట్లాడారు. గుండాల మండలం అన్ని రంగాల్లో వెనుకబడడానికి ఈ ప్రాంతం నుండి చట్టసభలకు ఎంపికైన ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాలని కోరారు. మండలంలో సాగునీరు, విద్య,వైద్యం, రోడ్లు,రవాణా,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మయ్యాయని విమర్శించారు.ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల ఓట్ల ద్వారా గెలిచి చట్టసభలకు ఎంపికైన పార్లమెంటు,శాసనసభ్యులు బడ్జెట్ ద్వారా తమకు వచ్చే నిధులలో మండల వాటా నిధులు కేటా యించాలని డిమాండ్ చేశారు.పాలకుల నిర్లక్ష్యం వల్ల మండలంలో ప్రభుత్వ బడులు మూత పడుతున్నాయని,ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు మౌలిక సదుపాయాలు లేక విద్య వైద్యం పేద ప్రజలకు అందని అందని ద్రాక్షగా మారిందన్నారు ఈ ప్రాంతం నుండి విద్యావైద్యం కోసం జనగామ,భువనగిరి,తిరుమలగిరి,మోత్కూరు తదితర ప్రాంతాలకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు.పరిశ్రమలు లేక యువత దూరప్రాంతాలకు వలసలు వెళుతున్నారన్నారు.సాగునీటి విడుదల విషయంలో ప్రచార ఆర్భాటం తప్ప పనులలో ప్రగతి లేదని విమర్శించారు. సాగునీటి కాలువల కింద భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అశ్వారావుపల్లి నుంచి నవాబుపేట రిజర్వాయర్‌కు వచ్చే మార్గంలో 18 కిలోమీటర్ల కాలువ మరమ్మత్తు పనులకు వెంటనే టెండర్లు పిలవాలని డిమాండ్ చేశారు.పోతరబోయిన సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మహాసభల ప్రారంభంలో శాఖపురం లింగయ్య పార్టీ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు పైల్ల యాదిరెడ్డి, మోత్కూరు, గుండాల, అడ్డగూడూరు మండలాల కార్యదర్శులు గుండు వెంకట నర్సు, మద్దెపురంరాజు,బుర్రు అనిల్,గుండాల మండల కమిటీ సభ్యులు పోతరబోయిన అంజయ్య,మల్లెబోయిన బాలయ్య,ఎండి ఖలీల్,అనంతుల పెదరామయ్య, శాఖపురం యాకన్న తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 5వ సీపీఐ(ఎం) మండల మహాసభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

నవంబర్ 5వ తేదీన భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) మండల 8వ మహాసభలో పార్టీ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.ఆదివారం మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు.మూడేండ్లుగా మండలవ్యాప్తంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, మార్కెట్ సౌకర్యం కల్పించాలని, పండిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. ఈ ప్రాంతంలో ధాన్యం కొనుగోలు ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని, తూకంలో జరుగుతున్న రైస్‌మిల్లుల్లో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని రైతాంగానికి అండగా ఉండి సమరశీల పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐ(ఎం) మూసీ జలవిష కాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని ప్రజలను కదిలించి గ్రామ గ్రామానపాదయాత్రలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేసిందన్నారు. పిల్లాయిపల్లి కాలువను పూర్తిస్థాయిలో పూర్తిచేసి చౌటుప్పల్ ప్రాంతం వరకు సాగునీరందించాలని పోరాడిందన్నారు.ఇంకా వృత్తిదారుల పక్షాన, వ్యవసాయ కూలీలు, ఉపాధి కార్మికుల పక్షాన, సంఘటిత సంఘటిత కార్మికుల పక్షాన, విద్యార్థి యువకుల సమస్యల పైన, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విద్యా, వైద్యం, ఉపాధి కోసం కూడా పోరాటాలు నిర్వహించామని ఈ మహాసభల సందర్భంగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకుని మండల సమగ్రాభివృద్ధి కోసం తీసుకుని పోరాటాల గురించి ఈ మహాసభలో చర్చించబోతున్నామని తెలియజేశారు. ఈ మహాసభలను పోచంపల్లి ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఆ పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, కలుకూరి బిక్షపతి, బొడ్డు కిషన్ , పత్తి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలపై ప్రభుత్వం దృష్టి సాధించాలి

- భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు

నవతెలంగాణ-రామన్నపేట

భవన నిర్మాణ కార్మికులకు గ్రామాల్లో చేసే వైద్య క్యాంపులపై ప్రభుత్వం దృష్టి సాధించి జరిగే అవినీతిని బయట పెట్టి, అరికట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలలో 12మంది వైద్యబృందంతో సహా ఒక డాక్టర్ ఉండాలనే నిబంధనలను తుంగలో తొక్కి కేవలం ఒక ల్యాబ్ టెక్నీషియన్‌తో రక్త నమూనాలు సేకరించి తూతూ మంత్రంగా పరీక్షలు నిర్వహిస్తు న్నారని విమర్శించారు. ప్రభుత్వం ఒక్కరికి రూ.3200 కేటాయించగా పరీక్షలు నాస్తిరకంగా నిర్వహిస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు. దీనిపై సంక్షేమ బోర్డు, ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సాధించి జరిగే అవినీతిని బయట పెట్టాలన్నారు. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాల మారయ్య, మండల నాయకులు గొరిగె ఆదిమలేష్, బిడ్డ మల్లయ్య, బుడ్డ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా రుణమాఫీ ఏమైంది?

- హైడ్రా పేరుతో పేదల కడుపు కొడుతున్న ప్రభుత్వం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతు భరోసా ఎకరానికి రూ.15000 ఇస్తామని చెప్పి రైతు రుణమాఫీ రెండు లక్షలు చేస్తామని చెప్పి 40 శాతం మందికి రుణమాఫీ జరగలేదని రైతు భరోసా ఒక్క రైతు ఖాతాలో వేయలేని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతు భరోసా రైతు ఖాతాలో వేసి రెండు లక్షల రుణమాఫీ చేయాలని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. రైతుల సంక్షేమానికి ముందుచూపుతో బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షలాది ఎకరాలకు నీరు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. గతంలో నకిరేకల్-నార్కెట్‌పల్లి వరకు నీరు అందించిన చరిత్ర ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ద్వారా నీరు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు మూసీని సుందరీకరణం చేయడం స్వాగతిస్తున్నాం పెట్టుబడిదారుల కోసం వారి వ్యాపారాల కోసం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ పాక వెంకటేశం,బీఆర్ఎస్ అధ్యక్షుడు పి.సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ లింగస్వామి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, కుడికాల.అఖిల, బలరాం దేవరాయ్‌కుమార్, మాజీ సర్పంచ్ సామ రవీందర్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, సీత వెంకటేశం, సుధాకర్‌రెడ్డి, నోముల ఉపేందర్‌రెడ్డి,భానుచందర్ పాల్గొన్నారు.



ఆలేర్ రెవెన్యూ డివిజన్‌ను వెంటనే ప్రకటించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఎన్నికల హామీలలో ఒకటైన ఆలేర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటును వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని సీపీఐ(ఎం) ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు మండలపరిధిలోని దూసరి సత్తయ్య నగర్, దూపటి వీరయ్య ప్రాంగణంలో (కేబీఆర్, గార్డెన్స్) నిర్వహించిన ఆ పార్టీ మండల 8వ మహాసభలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా రెండవసారి మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.మండల మహాసభలో మూడు సంవత్సరాల నుండి పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు మండల వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా ఉద్యమాల గురించి చర్చించామన్నారు. మండలవ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామని తెలియజేశారు.గంధమల్ల ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందజేయాలని, ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ,ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలని కోరారు. గుండ్లగూడెం రైల్వే గేటు తొలగించి అండర్ పాస్ ఏర్పాటు చేయాలని, ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. 12 మందితో సిపిఐఎం మండల కమిటీ ఏర్పాటు ఆరుగురితో కార్యదర్శి వర్గ సభ్యుల కమిటీ మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా దూపటి వెంకటేష్, సూదగాని సత్యరాజయ్య, జూకంటి పౌల్, నల్లమాస తులసయ్య, పిక్క గణేశ్, దాసి శంకర్ ,కమిటీ సభ్యులుగా సంగి రాజు, అందే అంజయ్య మిట్ట శంకరయ్య ,చౌడబోయిన యాదగిరి, జాలపు లక్ష్మి, కేతవత్ లక్ష్మిలు ఎన్నికయ్యారు.

పట్టణంలో కోతుల స్వైరవిహారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రియల్ ఎస్టేట్ వ్యాపారం కారణంగా అడవులు పూర్తిగా అంతరించిపోతుండడంతో అడవులలో నివసించే కోతులు, ఎక్కడ చూసినా పట్టణ ప్రాంతాలలో సంచరిస్తున్నాయి. ఆలేరు పట్టణంలో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. రోడ్లపైకి వచ్చి చేరి , ద్విచక్ర వాహనదారులను , ప్రయాణికులను, పాదచారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రోడ్లపై ఉన్న తోపుడుబండ్లలో వివిధ రకాల పండ్లు, కిరాణా షాపులలో సామగ్రి, కూరగాయల షాపులలో కూరగాయలు ఆదమర్చి ఉంటే చాలు అమాంతం ఎత్తుకెళ్తున్నాయి. ఇళ్లలోకి చొరబడి వంట సామగ్రిని అపహరిస్తున్నాయి. వండిన అన్నంతో కూడిన గిన్నెలను సైతం ఎత్తుకెళ్తున్నాయి. కోతుల సంతతి రోజురోజుకు విపరీతంగా పెరుగుతుండడంతో గృహ సముదాయాలలో పండ్ల ఇతర మొక్కలు పెంచుకునే పరిస్థితి లేకుండా పోయింది. రైల్వేస్టేషన్‌లో, బస్టాండ్ వద్ద ప్రయాణికుల వద్ద చేతి సంచులు బ్యాగులు, కవర్లు అదమర్చి ఉంటే చాలా అమాంతం ఎత్తుక పోతున్నాయి. దాబాల పైన ఉన్న డిష్, సెటప్ బాక్స్ లను విరిచేస్తు న్నాయి. ఇంత జరుగు తున్నా, పాలకులకు అధికారులకు పట్టింపు లేదని ప్రజలు వాపోతున్నారు. వెంటనే కోతుల నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



సీపీఐ(ఎం) మందోళ్లగూడెం గ్రామకార్యదర్శిగా కొండే శ్రీశైలం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెంలో శనివారం నిర్వహించిన సీపీఐ(ఎం) 11వ గ్రామశాఖ మహాసభలో గ్రామ కార్యదర్శిగా కొండేశ్రీశైలంను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మందోల్ల గూడెం గ్రామపరిధిలో ఉన్న సమస్యలు సీసీరోడ్లు,డ్రయినేజీ,బీటీ రోడ్లు మంజూర య్యాయని,ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ సంఘాల్లో చురుకైన పాత్ర పోషించనట్టు తెలిపారు.గ్రామంలో సీపీఐ(ఎం) బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

'డబుల్' ఇండ్లకు కనీస వసతులు కల్పించాలి

నవతెలంగాణ-మోటకొండూర్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కనీస వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు డిమాండ్ చేశారు.ఆదివారం ఆ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కాలనీవాసుల సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న వారికి కనీస వసతులు లేవన్నారు.వారికి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ అధికారులను,ప్రజాప్రతినిధులను కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఏర్పాటు చేసింది కానీ వారికి కనీసం రోడ్డు లేని పరిస్థితి ఇండ్ల చుట్టూ గడ్డి పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు తేళ్లు వస్తున్నాయని కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలన్నారు.రెండుకిలోమీటర్ల దూరం వెళ్లి మంచినీళ్లు తెచ్చుకుంటు న్నామన్నారు.ఇండ్లలో విద్యుత్ షాట్ సర్క్యు అవుతుండడంతో భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు.వెంటనే విద్యుత్‌స్తంభాలను ఏర్పాటు చేసి లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు, మండల కమిటీ సభ్యులు వడ్డేబోయినమహేందర్, ఆరెగూడెం గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరు రమేష్, చెరుకుఅనిల్, కొల్లూరు నగేష్, కొల్లూరు నాగరాజు, కాలనీవాసులు ఎం.సంతోష్‌కుమార్, ఎండి వాలి, వరి కుప్పల మహేష్‌చారి మారబోయిన నర్సింహులు, సుధాకర్లక్ష్మి, చంద్రకళ, పద్మ, బాలనర్సమ్మ, జ్యోతి, సుశీల, స్వామి, చంద్రమ్మ, సంధ్య, సుశీల, లక్ష్మి, సరిత, జి.లక్ష్మి,యాదగిరి పాల్గొన్నారు.



ఆశ్రమానికి నిత్యావసర సరుకులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలోని శ్రీ యాదాద్రి అనాథశ్రమానికి హైదరాబాదుకు చెందిన షేర్ ద విజన్ సేవా సంస్థ వారు రూ.2లక్షల విలువైన నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సరుకులను ట్రస్ట్ చైర్మెన్ నారాయణ బియ్యం, కందిపప్పు, మంచినూనె, చక్కెర,మినప గుండ్లు,దొడ్డు రవ్వ,సన్న రవ్వ, గోధుమపిండి, పసుపు, కారం, జీలకర్ర, రెండు ఫ్యాన్లు,ఒకటి గీజర్, మిక్సీ,ఉప్పు తదితర రెండు లక్షల రూపాయలు గల సరుకులు పుట్టపాక యాదాద్రి అనాథ ఆశ్రమ ట్రస్ట్ చైర్మెన్ వర్కాల చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మా ఆశ్రమానికి విచ్చేసి అభాగ్యులకు నిత్యావసర సరుకులు అందించిన షేర్ ద విజన సేవా సంస్థ చైర్మన్ పి నారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. 16 నెలల నుండి ఆశ్రమం నడిపిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆశ్రమంలో పదిమంది అనాథలు ఉన్నారన్నారు.దాదాపుగా ఇప్పటికే తొమ్మిదిమందిని ఆశ్రమం నుండి వారి కుటుంబసభ్యులకు అప్పగించా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమకార్యదర్శి రావిరాల మల్లేష్, ఉపాధ్యక్షులు చిట్యాలవెంకటేష్, గజం హనుమంతు,సభ్యులు కేశవరెడ్డియాదవరెడ్డి, గ్రామస్తులు వనంస్వామి,గజం రమేష్,సిరిపోతు శ్రీనివాస్,కోన మల్లేష్,రావిరాల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో ఆదివారం నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కనుకుంట్ల రేఖబాబురావును కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నుచ్చు నాగయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూనూరు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి ఖాజా, ఉపాధ్యక్షులు జహంగీర్, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి పాశం ఎల్లయ్య, బుగ్గకుమార్, బుగ్గ రాములు, బుగ్గ ఐలయ్య, బుగ్గ శతయ్య, బుగ్గనర్సయ్య, బుగ్గ జానీ, యూత్ కాంగ్రెస్ నాయకులు కనుకుంట్ల కొండల్, సత్యనారాయణ, కనకుంట్ల కృష్ణ, తాళ్లపల్లి బాలకృష్ణ, కనుకుంట్ల సురేష్, నల్లగొండ ప్రభాకర్, ఆకారం గణేష్, సందల మహేష్,కూతాడి వెంకటేష్,గడ్డం జంగయ్య,చిన్నపాక కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డుతో బాధ్యత పెరిగింది

నవతెలంగాణ-భువనగిరి

మూడు దశాబ్దాలుగా సమాజంలోని సామాజిక రుగ్మతల నిర్మూలనకు, పిల్లల హక్కుల రక్షణ, నాణ్యమైన విద్య కోసం, మహిళలకు, వికలాంగులకు, వయోవృద్ధులకు మనోధైర్యం కలిగిస్తూ, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షోయబుల్లాఖాన్ హాల్‌లో బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర ఏడవ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సినీ గేయరచయిత, మౌనశ్రీ మల్లిక్ చేతులమీదుగా మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ పురస్కారం' అందుకున్న కొడారి వెంకటేష్ మీడియాతో మాట్లాడారు.సామాజిక విప్లవ కారుడు మహాత్మా జ్యోతిబాపూలే ఆలోచనలు, ఆశయాల కోసం పనిచేస్తున్న తనకు మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డు రావడం తో సామాజిక బాధ్యత మరింత పెరిగిందన్నారు.నేడు సైన్స్ ఎంతో అభివృద్ధి చెందినా, ఆదునిక సమాజంలో బాణామతి, చేతబడి లాంటి మూఢనమ్మకాలు ఉండడం విచారకరమని తెలిపారు.మూఢనమ్మకాల నిర్మూలన కోసం చట్టం రావాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల సంఘం బాధ్యునిగా నిత్యం దోపిడీకి, కల్తీకి గురవుతున్న వినియోగదారులను చైతన్యం చేస్తున్నాని తెలిపారు.తన సామాజిక సేవలను గుర్తించిన 'బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ చైర్మెన్ నల్లా రాదాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రహ్మణ్యన్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు ఎన్.డి వెంకాయమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర బాధ్యులు ఎన. ఫణికుమార్ అధ్యక్షులు ఎంఎం గౌతమ్, రాష్ట్ర కమిటీ సభ్యులకు, జాతీయ అవార్డుల ఎంపిక కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ మహ్మద్ షానూర్‌బాబా, సభ్యులు మైలారం జంగయ్య, ననుబాల మల్లయ్య యాదవ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | అక్టోబర్ 28, 2024 | www.navatelangana.com

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ



మండలకేంద్రం ఆవాస గ్రామమైన మల్లేపల్లికి చెందిన స్థానిక గ్రామపంచాయతీ కార్మికుడు పల్లెర్ల యాదయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు.మృతుడి కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఐటిపాముల రవీంద్ర సౌజన్యంతో ఆదివరం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పల్లెర్ల సుధాకర్, పల్లెర్ల రామచంద్రం, పనుమటి కిషన్, పల్లెర్ల గణేష్, పల్లెర్ల మురళి,పల్లెర్ల మచ్చగిరి, పల్లెర్ల సహదేవ్, పల్లెర్ల కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూడు వాయిదాల డీఏను ప్రకటించాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

కరువు భత్యం డీఏ పెండింగ్‌లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదా చేయడం జీవో 317 సమస్యలపై దాటవేత వైఖరి పట్ల రాష్ట్రంలో ఉపాధ్యాయులంతా తీవ్రంగా నిరసిస్తున్నారని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మిర్యాల దామోదర్, ముక్కెర్ల యాదయ్యలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లో బకాయిలు పడిన మూడు వాయిదాల డీఏను విడుదల చేస్తామని, పెండింగ్ డీఏలను విడుదల చేస్తామని, సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని, జీవో 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని పది నెలలుగా ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా ఓపిక పట్టామని తెలిపారు.

కేటీఆర్ ఇంటిపై దాడి చేయడం అన్యాయం

- జన్వాడ ఫామ్‌హౌస్, కేటీఆర్ ఇంట్లో పోలీసులు సోదాలు చేయడంపై మండిపడ్డ మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ఎక్కడో ఏదో జరిగితే కారణం, వారెంట్ లేకుండా ప్రతిపక్ష పార్టీ నేత కేటీఆర్ ఇంటిపై పోలీసులు దౌర్జన్యంగా దాడి చేయడం అన్యాయమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. జన్వాడ ఫార్మ్ హౌస్, కేటీఆర్ ఇంట్లో పోలీసులు సోదాలు చేయడంపై మండిపడ్డ ఆయన ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని సోదాలు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. రేవంత్ సోదరులపై చాలా ఆరోపణలు వస్తున్నాయని మరి వారి ఇళ్లపై పోలీసులకు ఇలాగే చేసే దాడి చేసే దమ్ముందా అని పేర్కొన్నారు. స్వయంగా పోలీసులే రేవంత్ తమ్ముడితో సెటిల్ చేసుకోమని బాధితులకు చెబుతున్నారని విమర్శించారు. ఇది కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకమని ఆరోపించారు. పై నుండి మోడీ, ఆదానీలే రేవంత్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు.నిజామ్ కాలంలో కూడా ఇంతలా దుర్మార్గంగా పనిచేయలేదని పేర్కొన్నారు. చిల్లర దాడులు మమ్మల్ని బయపెట్టలేవని చెప్పారు. మాకు అరెస్టులు కొత్త కాదని ఎఫ్ఐఆర్, సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే ఇలాంటి దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా కేటీఆర్ కి ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేకే దాడులు చేస్తున్నారని విమర్శించారు. వరదల సందర్భంగా భౌతిక దాడులు చేస్తేనే ఎం కాలేదని ఇప్పుడు పోలీసులను వాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా గొంతుకైన కేటీఆర్‌కి సమాధానం చెప్పలేక చిల్లర వేషాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో విదేశీ వాచీల వ్యవహారం ఎటుపోయిందని ఆయన ప్రశ్నించారు. మంత్రుల ఇళ్ళల్లో సోదా చేస్తే మీరనుకున్నయి దొరుకుతాయన్నారు. ఎన్ని కుట్రలు చేసినా తమ ప్రజాపోరాటం ఆగదన్నారు. ప్రజలే కేటీఆర్‌ని రక్షించుకుం టారని చెప్పారు. సెక్యూరిటీ లేకుండా వస్తే కేటీఆర్, రేవంత్ చేరిష్మాలు ఏంటో తెలుస్తుందన్నారు. తెలంగాణలో గృహ ప్రవేశానికి దావత్‌లు జరగడం సర్వసాధారణం అని పేర్కొన్నారు. మంత్రులే పట్టపగలు తాగి తిరుగుతున్నారని వారికి పరీక్షలు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. లేనివి ఉన్నట్టు సృష్టించి కేసులు బనాయించాలని చూస్తున్నారని మండిపడ్డారు. మీరు ఎంత దుర్మార్గానికి దిగజారినా కేటీఆర్ ఇమేజ్ పెరుగుతుంది తప్ప తగ్గదన్నారు. కార్పొరేట్లకు దోచే కుట్రను దారిమరల్చేందుకే ఇదంతా చేస్తున్నారని విమర్శించారు. చట్ట పరిధిలో పనిచేయకపోతే డీజీపీ సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. తప్పకుండా తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. కాంగ్రెస్ చెప్పినట్లు కాకుండా పోలీసులంతా చట్ట పరిధిలో పని చేయాలని కోరారు. రౌడీల్లాగా చట్టవిరుద్ధంగా పోలీసులు వస్తున్నారని విమర్శించారు. అనుమతి లేకుండా రావడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. వెంటనే సోదాలు ఆపి పోలీసులు వెనక్కి రావాలని డిమాండ్ చేశారు.దాడులు ఇలానే కొనసాగితే పోలీసుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగదీష్ రెడ్డి హెచ్చరించారు.



బాధితులకు అండదండగా ఉంటా

- స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

చట్టాలపై అవగాహన కలిగిస్తూ బాధితులకు అండదండగా నిలబడతానని, న్యాయాన్ని గెలిపించి నేరస్తులకు శిక్షపడేలా బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తిస్తానని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ తెలిపారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ జిల్లాకేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీలు, ఎంపీలు, శాసనసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెలశివకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాచరిత్రలోనే స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వేముల రంజిత్ మొట్టమొదటిసారిగా నియామకం కావడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రముఖవ్యాపారవేత యాట వీరారెడ్డి, కాంగ్రెస్ క్రిస్టియన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుల విజయ్‌కుమార్, కౌన్సిలర్ పల్లె రంజిత్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థిసంఘం సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్‌కుమార్, అసోసియేషన్ అడ్వకేట్స్ ఎరుపులకామేశ్వర్, బర్రె సైదులు, మీడియా యూనియన్ నాయకులు మల్లేష్‌యాదవ్, జిల్లా కన్వీనర్ అల్లం పల్లి కొండన్న, రాష్ట్ర కోఆర్డినేటర్ బాకీ తరుణ్, రమేష్, మిత్రాస్, యూనిట్ ఆఫ్ యూత్ చైర్మెన్ కంబాలపల్లి శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంటసుమంత్, పుట్ట మహేష్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల శివతేజ, కొండల్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకం అక్షరముత్యాల మాల

నవతెలంగాణ-భువనగిరి

పుస్తకం పుటలు ఆల్చిప్పల నడుమన పొదిగిన అక్షరముత్యాల మాల అని రిటైర్డ్ తహసీల్దార్ కోమటిరెడ్డి మోహన్ ండ్డి, ప్రముఖ రచయిత జన్వాడ రామస్వామిలు పేర్కొన్నారు.ఆదివారం భువనగిరి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో బాగాయత్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత లెక్కల మల్లారెడ్డి రచించిన జీవన గమనాలు, జీవన చిత్రాలు, అనే పుస్తకాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. పుస్తకం ఉంటే చాలు సమాజ సాహిత్యం మన చెంతనే ఉంటుందన్నారు.లెక్కల మల్లారెడ్డి 1970 నుండి పుస్తకాలు రాసుకుంటూ చైతన్యవంతం చేశారని పేర్కొన్నారు. పుస్తకాలపై పూర్వ విద్యార్థి అరూర్ కిరణ్‌కాంత్ సమీక్ష చేసి వినిపించారు.ప్రతి కవిత సామాజిక దృశ్య మాలికే అని కొనియాడారు. కవితలు దేనికదే ప్రత్యేకత సంపాదించుకున్నాయన్నారు.లోతైన భావజాలంతో తను అనుభవించిన అనుభవాలతో కూర్చిన అక్షర సముదాయాలు సామాజిక దృక్పథతో రాశారనిపేర్కొన్నారు. నేటి సమాజపు తీరుతెన్నులను కళ్ళకు కట్టినట్లు వ్యక్తీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత లెక్కల మల్లారెడ్డి, పూర్వ విద్యార్థులు మాయ దశరథ, పూస శ్రీనివాస్, బుర్ర రాజు అనంత చందర్, మాటూరు శ్రీలత, మదాసు ప్రశాంతి పాల్గొన్నారు.

జాతీయ రహదారి పైపైకి మురుగునీరు

- అస్తవ్యస్తంగా రైల్వే గేట్ అండర్‌డ్రయినేజీ పనులు

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు మండల కేంద్రంలో రైల్వే గేట్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులలో నిర్లక్ష్యం కారణంగా అస్తవ్యస్తంగా జరగడంతో, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, మురుగునీరు జాతీయ రహదారి రోడ్డు పైపైకి రావడంతో వచ్చి చేరడంతో మెయిన్‌రోడ్ కంపుకంపుగా మారింది. ఏడాదికాలంగా రైల్వేగేట్ వద్ద యాదగిరి హోటల్ నుండి, అయ్యప్ప దాన దుకాణం, పాత ఇనుప సామాను కొనుగోలు షాపు వరకు అండర్ డ్రైనేజీ పనులు సక్రమంగా జరగకపోవడంతో షాపు నిర్వాహకుల గోసవర్ణనాతీతం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్లక్ష్యంగా వదిలివేయడంతో షాపులు సక్రమంగా నడవడం లేదని, దీంతో వ్యాపారం కుంటూ పడిందని షాపుల నిర్వాహకులు వాపోతున్నారు.మరోవైపు అండర్‌గ్రౌండ్ నిర్మాణం తర్వాత మూసే క్రమంలో గృహ సముదాయాల నుండి వచ్చే మురుగునీరు డ్రయినేజీ పైపుల ద్వారా అండర్ గ్రౌండ్ డ్రయినేజీలో కలపకుండా నిర్లక్ష్యంగా వదిలివేయడంతో శ్రీ లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్, ఎరువుల షాప్ ముందు నుండి, శ్రీ లక్ష్మీ నరసింహ చికెన్ షాపు వద్ద రోడ్డుపైకి మురుగునీరువచ్చి చేరుతుంది. పట్టణంలో మురుగునీర్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం కారణంగా రోడ్లపైకి మురుగునీరు రావడంతో విషపూరిత క్యూలెక్స్, ఎనాఫిలిస్ , తెల్ల మచ్చలతో కూడిన దోమలు విపరీతంగా పెరిగిపోయాయి.వాటి ద్వారా అంటువ్యాధులు కలరా ,మలేరియా, టైఫాయిడ్ విషజ్వరాలు రావడంతో రైల్వే గెట్ పరిసరాల ప్రాంత ప్రజలు విషజ్వరాలు వచ్చి అతలాకుతలమయ్యారు. మెరుగైన ఆరోగ్యం కొరకు ఆస్పత్రుల చుట్టూ తిరిగి వేల రూపాయలు ఖర్చు చేసుకున్నారు. డ్రయినేజీ నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో కొన్ని చోట్ల మంచినీళ్ల సైతం కలుషితంగా మారాయని, డ్రయినేజీ నిర్మాణపనులు చేపట్టిన కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరిచి, మురుగునీరు సక్రమంగా వెళ్లేలా చూడాలని, నిర్మాణ పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీ లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్, ఎరువుల షాపు నిర్వాహకులు పడిగల రాజు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-సూర్యాపేట

2000-01 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక సరస్వతి విద్యానిలయంలో ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు 23 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మురళీకృష్ణ, సోమయ్య బ్రహ్మయ్య, మురళీధర్ రెడ్డి, లచ్చిరెడ్డి, విక్రమ్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి లను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు నర్సింహా మూర్తి మాట్లాడుతూ 23 సంవత్సరాల తరువాత తమను పిలించి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థుల కన్వీనర్ దండ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో పేద విద్యార్థులకు విద్యాబోధన అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఇదే విధంగా గత 23 సంవత్సరాలుగా చదువుకున్న విద్యార్థులందరికీ తమవంతుగా గురువులను గౌరవించి కృతాజ్ఞాభివందనములు తెలియజేసే బాధ్యత ఉందన్నారు. సరస్వతి విద్యాపీఠ్ కరస్పాండెంట్ యానాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సరస్వతి విద్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా తెలుగు మీడియాని అందిస్తూ ఎంతోమంది విద్యావేత్తలను,మేధావులను తయారు చేసిన ఘనత పాఠశాలకు ఉందని పేర్కొన్నారు. పాఠశాలను సరస్వతీ విద్యాపీఠ్ గా మార్చి 2025- 26 సంవత్సరంలో పున ప్రారంభం చేసి పేద విద్యార్థులకు అందుబాటులో ఇంగ్లీష్ మీడియం బోధిస్తూ ప్రారంభించబోతున్నామని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు దశరథ,నాగరాజు, పరశురాములు, బాలాజీ శ్రీకాంత్ సంతోషి పావని సుకన్య తదితరులు గురువులను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గురువులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సన్నవడ్లకే రూ.500 బోనస్

చౌటుప్పల్ రూరల్:సన్నరకాల వడ్లకు రూ.500 బోనస్ రైతులు పొందాలని సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు.ఆదివారం పెద్దకొండూరు మసీదు గూడెం నక్కలగూడెం గ్రామాలలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యాల కొనుగోలు సెంటర్లను చింతల దామోదర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంటకు సన్నారకాలు పండించిన రైతులు వలిగొండ రోడ్డులో తాళ్లసింగారం కొనుగోలు సెంటర్‌లో విక్రయిం చాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్‌చైర్మెన్ చెన్నగోని అంజయ్యగౌడ్, పెద్ద కొండూరు మాజీ సర్పంచ్ కాయితి రమేష్‌గౌడ్, సంఘం కార్యదర్శి వై.రమేష్,డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

బీసీ జన గణనను స్వాగతిస్తున్నాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం బీసీ జన గణన పారదర్శకంగా లెక్కించాలని అవకతవకలు లేకుండా సక్రమంగా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగునాగార్జున అన్నారు. ఆదివారం నల్లగొండ మండలం జి చెన్నారం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ కట్ట అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఎట్టకేలకు ప్రభుత్వం బీసీ జనాభా లెక్కలను కట్టడం హర్షించదగ్గ పరిణామమన్నారు. జనాభా లెక్కల ఆధారంగా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడంతో పాటు ప్రజా ప్రాతినిధ్యలో కూడా రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు. సంక్షేమఫలాలు ప్రజలకు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, నాయకులు కట్ట అంజయ్య, మారగోని అంజయ్య, ఉప్పునూతుల శ్రీను, ఎర్రయ్య, పాండురజు, నర్సింహా, వెంకటయ్య, గిరి, ఆనంద్, శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు రిజర్వేషన్లు పెంచాలి

నవతెలంగాణ-చింతపల్లి



యాదవులకు రిజర్వేషన్లు పెంచాలని జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని సాయి సుమంగళి ఫంక్షన్ హాల్ లో యాదవ కమిటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించి యాదవుల అభివృద్ధికి కృషి చేయాలని వారన్నారు. పంచాయతీ ఎన్నికల నుండి పార్లమెంట్ వరకు రిజర్వేషన్ల శాతం పెంచి యాదవ సంక్షేమానికి 100 కోట్ల బడ్జెట్లో కేటాయించాలని వారన్నారు. గొల్ల కురుమలు ఎంతో కష్టపడి గొల్లల కాపరిగా ఉండి అడవుల్లో సైతం దారిని చూపించే ఏకైక వ్యక్తి గొల్ల కురుమల ని వారన్నారు. అనంతరం చింతపల్లి మండల కమిటీని ఏర్పాటు చేశారు చింతపల్లి మండల అధ్యక్షునిగా దాసరి నిరంజన్ యాదవ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గునబోయిన కొండలను, ఉపాధ్యక్షుడిగా శిమార్ల కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా, గంగల వెంకట యాదవును, కార్యదర్శిగా జబ్బు లింగస్ యాదవును, సంయుక్త కార్యదర్శిగా గొడుగు శీను నాదరి శ్రీశైలం ను, కోశాధికారిగా మర్ల వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొని తీర్మానించారు. పదిమంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోదంగి గోవర్ధన్ యాదవ్, గొర్రెల సంగం అధ్యక్షులు సూదినబోయిన సుధాకర్ యాదవ్, రాష్ట్ర యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు మామిడి పద్మ, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, జంగిటి నరసింహ ,నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీలు ముత్యాల సర్వయ్య, గోవింద్ యాదవ్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ యాదవ్ కడారి మల్లయ్య యాదవ్, పల్ల వెంకట యాదవ్, యువజన సంఘం జిల్లా గొడ్డటి మధు యాదవ్, వడ్లకొండ సత్తయ్య, గుండెబోయిన జంగయ్య శివర్ల రమేష్‌యాదవ్, ముడిగా వెంకటయాదవ్, దాసరి నిరంజన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ ప్రతినిధి సాదత్ అలీకి సీపీఐ(ఎం) నాయకుల సన్మానం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ దినపత్రిక నార్కట్‌పల్లి రిపోర్టర్‌గా సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి నవతెలంగాణ ఉమ్మడి జిల్లా ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన సాదత్ అలీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ సీపీఐ(ఎం) నాయకులు ఆదివారం మండల కేంద్రంలో సన్మానించారు. పేద బడుగు బలహీన వర్గాల పక్షాన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి చెరుకుపెద్దులు, మాజీ వైస్ఎంపీపీ కల్లూరి యాదగిరి, మండల కమిటీ సభ్యులు దండురవి, కొప్పు శ్రవణ్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరిశంకర్, మాదగోని సైదులు, దండు శ్రీను పాల్గొన్నారు.

మూసీని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-అడ్డగూడూర్

మూసి ప్రక్షాళన చేసి గోదావరి నీళ్ల తెచ్చి మూసీని సస్యశ్యామలం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మందుల సామేలు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు.ఆదివారం అడ్డగూడూరు మండలంలోని మా నాయకుంట గ్రామం బిడ్జి వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మద్దతుగా మూసీ నది పరివాహక రైతుల ఆత్మీయ సమ్మేళనం సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ: మంచి చేయాలి మురికి కూపంలో బతుకుతున్న ప్రజలకు దారి చూపాలన్న ఆలోచనతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోకుండా ప్రతిపక్ష పార్టీలు కేవలం ప్రభుత్వాన్ని బదనాం చేయడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని తెలిపారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ మూసీ నది మీద ఎంతోమంది ప్రజలు రైతులు ఆధారపడి ఉన్నారన్నారు. కానీ ఆ కాలుష్యం వల్ల పండించే పంట అమ్ముకునే పరిస్థితి లేదన్నారు.పదేండ్లలో వాళ్లు చేయలేనిది మేము చేస్తున్నామన్నారు.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన చేసి మూసిని సశశ్యామలం చేస్తామని హైదరాబాదు మురికి, కంపెనీ వ్యర్ధాలతో మూసీ కలుషితమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాసోజు శంకరమ్మ, సీనియర్ నాయకులు జ్ఞానసుందర్, మండల అధ్యక్షులు పులిబోయిన లింగయ్య, శాలిగౌరారం అధ్యక్షులు సమరంరెడ్డి, మోత్కూర్ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, అడ్వకేట్ యుగంధర్, సీనియర్ నాయకులు, నాయకురాలు, రైతులు, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి



నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్కరూ సేవాదృక్పథం కలిగి ఉండాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలో ప్రసిద్ హాస్పిటల్స్ వారి సౌజన్యంలో ఉచిత మెగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్పిటల్ చైర్మెన్ చైతన్య రాజును దేవరకొండ శాసనసభ్యులు అభినందించారు. ప్రతి నెలలో రెండు సార్లు ఉచిత మెగా శిబిరాన్ని గ్రామీణ ప్రాంత వాసులకు అందజేయడం ఎంతో సంతోషకరమని వారన్నారు. ఎలాంటి శస్త్ర చికిత్సలకైనా వనస్థలిపురంలోని ప్రసీద హాస్పిటల్‌లో చూడబడునని వారు తెలిపారు. గర్భిణులకు సిజరింగ్ కాకుండా నార్మల్ డెలివరీ చేసే ప్రయత్నం చేస్తానని, సంతానలేమి సమస్యలకు, మోకాలు నొప్పులకు గుండె జబ్బులకు ఉచిత వైద్యం అందజేస్తున్నట్లు వార్తలు తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలోని గ్రామాలు నుండి ఎంతోమంది రోగులు డాక్టర్లకు వారి వారి సమస్యల గురించి తెలిపి ట్రీట్మెంట్ పొందారు రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. జ్వరం డెంగు మలేరియా టైఫాయిడ్ గొంతు నొప్పి దగ్గు కడుపునొప్పి, అతిస్రావం మధుమేహం కంటి సమస్యలు రక్తహీనత చెవి సమస్యలను సంబంధించిన డాక్టర్లు పరీక్ష లు చేసి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మెన్ చైతన్య రాజు, ప్రదీప్ జనరల్ ఫిజీషియన్, హైమావతి, గైనకాలజిస్ట్, సూర్య ప్రకాష్ జనరల్ సర్జన్, వెంకట్ రెడ్డి, నరేష్, శ్రీనివాస్, భార్గవి 18 సిస్టర్స్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్,కొండూరు పవన్ కుమార్, దొంతం సంజీవరెడ్డి , మాజీ జెడ్పీటీసీ హరినాయక్, సిరాజ్ ఖాన్ రియాజ్ భాషా , మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ప్రశాంత్, కిషన్ నాయక్, అనంతల జంగయ్య గౌడ్, అనంతల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

గీత కార్మికుల్ని పరామర్శించిన సంఘం నాయకులు

రామన్నపేట: తాటిచెట్టు పై నుండి పడి గాయాల పాలైన పైల్వాన్ పురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు కల్లెపు మహేష్‌ను రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఆదివారం కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు భావండ్లపల్లి బాలరాజు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత వృత్తిపైనే ఆధారపడి జీవించే కళ్లెపు మహేష్ ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడడంతో తీవ్ర గాయాలయ్యాయని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర రవీందర్, పులిబిక్షం మండల కమిటీ సభ్యులు పబ్బతి ఆంజనేయులు, రాగిర్ బాలకృష్ణ, భావనలపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం



- సీఐ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో ఆదివారం కొంపెల్లి రాజ్‌కుమార్, శ్రీ ఆర్కే హాస్పిటల్ డాక్టర్ చావ రాజ్ కుమార్, ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ ఎస్.వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ. గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనియమన్నారు.ప్రజలలో చైతన్యాన్ని కలిగించే ఇటువంటి స్వచ్ఛంద కార్యక్రమాలు మరిన్ని కూడా యువత ఆధ్వర్యంలో జరగాలని అప్పుడే గ్రామాల అభివృద్ధి చెందుతాయన్నారు.అనంతరం డాక్టర్ చావా, మెడిసిటర్ హాస్పిటల్ డాక్టర్ నర్సింహ ఆర్థోపెటిక్, డాక్టర్ సంతోష్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై డి.నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | అక్టోబర్ 28, 2024 | www.navatelangana.com

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. పేర్కొన్నారు.నార్కట్‌పల్లి పట్టణంలోని ఎస్సీ కమిటీహాల్‌లో మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణాకేంద్రాన్ని ఆదివారం ప్రారంభించి మాట్లాడారు.మహిళను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వమని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్వామి మరణం సాహిత్యానికి తీరని లోటు



నవతెలంగాణ-క్లాక్‌టవర్

కవి, రచయిత ఉపాధ్యాయుడు డాక్టర్ మండల స్వామి ఆకస్మిక మరణం తెలుగు సాహిత్యానికి తీరనిలోటని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.స్వామిపై రాసిన స్మృతి కవిత్వం, వ్యాసాలతో వెలువరించిన 'స్నేహపరిమళం' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.సృజన సాహితీ ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగిన మండల స్వామి సంస్మరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ...ఆయన రచనలు ప్రజాచైతన్యానికి దోహదం చేశాయని కొనియాడారు. ప్రముఖ సాహితీవేత్త ఏనుగు నర్సింహారెడ్డి మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన మండల స్వామి సాహిత్యం ప్రజలకు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తండు కృష్ణకౌండిన్య, డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, మునాస్‌వెంకట్, డాక్టర్ సాగర్లసత్తయ్య, బండారుశంకర్, గడ్డంశ్రీను, కాసుల ఆంజనేయులు, నకిరేకంటి శ్రీనయ్య, శ్రీకళ రామమూర్తి పెరుమాళ్ళ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



రైతు భరోసాను రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట మండల పరిధిలోని వికాస్ బీఫార్మసీ కాలేజీలో నిర్వహించిన సీపీఐ(ఎం) సూర్యాపేట 3టౌన్, సూర్యాపేట రూరల్ మహాసభలకు పార్టీ మండల కమిటీ సభ్యులు చెరుకు సత్యం, పట్టణ కమిటీ సభ్యులు మందడి రాంరెడ్డి అధ్యక్షత వహించిన ఈ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బీజేపీ దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 60 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదుఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని.గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు కొనతం నారాయణరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సూర్యాపేట 3 టౌన్ మరియు సూర్యాపేట రూరల్ లో ఈ మూడు సంవత్సరాల కాలంలోసిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలనివేదికనుసిపిఎం 3 టౌన్ కార్యదర్శి మేకన బోయిన శేఖర్, సూర్యాపేట రూరల్ మండల కార్యదర్శి మారం చంద్రారెడ్డి వేరువేరుగా ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ, మామిడి మరియమ్మ, చింత మంగయ్య, చింతలచెరువు బిక్షం లకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టి పెళ్లి సైదులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి,కొప్పుల రజిత, మేకన పోయిన సైదమ్మ, సీపీఐ(ఎం) త్రీటౌన్ కార్యదర్శి మేకన బోయిన శేఖర్, సూర్యాపేట రూరల్ కార్యదర్శిమారం చంద్రారెడ్డి, పార్టీ వన్‌టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్, మండల, పట్టణ నాయకులు నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, పందిరి సత్యనారాయణరెడ్డి, బోల్ల నాగేందర్‌రెడ్డి, చిట్టింకి యాదగిరి, కామల్ల లింగయ్య, మేరెడ్డి కృష్ణారెడ్డి, గుండాల పుల్లయ్య, నారాయణ వీరారెడ్డి, తీగల లింగయ్య, పొదిల అంజయ్య, నోముల ధర మూర్తి, నెమ్మాది లాజర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

రాష్ట్రంలో జిల్లాల విభజన జరిగిన తర్వాత అభివృద్ధి విషయంలో జిల్లాలు వెనుకబడ్డాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణ పరిధిలోని వెన్నెల కళాశాల ఆడిటోరియంలో ఆపార్టీ పట్టణ 13వ మహాసభ వనం రాజు అధ్యక్షతన నిర్వహించారు.మహాసభల ప్రారంభ సూచికంగా సీనియర్ నాయకులు గంధమల్ల మాతయ్య అరుణపతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి ఎనిమిదేండ్లవుతున్నా అభివృద్ధి విషయంలో శూన్యం కనబడుతుందన్నారు. గత ప్రభుత్వంలో భువనగిరి జిల్లా అభివృద్ధికి నోచుకోలేదన్నారు.జిల్లా కేంద్రంలోని ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు సరైన సౌకర్యాలు, సరిపడ డాక్టర్లు లేక కాలంవెళ్లదీస్తున్న పరిస్థితి ఉందన్నారు.జిల్లా కేంద్రమైనప్పటికీ ఏరియాస్పత్రిని సూపర్ స్పెషాలిటీ వైద్య ఆస్పత్రిగా ఎందుకు రూపుదిద్దడం లేదన్నారు.ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల లేకపోవడంతో విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పట్టణ కేంద్రంలో పలు వార్డులలో ప్రజలు డ్రైనేజీలు, మంచినీటి సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పాటుపడేటట్లు రూ.100 కోట్ల బడ్జెట్‌ను కేటాయించి సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. చిన్న జిల్లాల అభివృద్ధి మీద నిర్లక్ష్యం విడాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పీఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, సీపీఐ(ఎం) పట్టణ నాయకులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, బర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య, వనంరాజు, దాసరి మంజుల, కల్లూరి నాగమణి, లావుడియా రాజు, చింతల శివ, ఈర్ల రాహుల్, దిడ్డికారి మైసయ్య, జయమ్మ, మాయరాణి, తాడూరి కళమ్మ, ఎండి సలీం, మద్యబోయిన సుందరయ్య పాల్గొన్నారు.



విజయవంతమైన మహా రుద్రాభిషేకం

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోని ఎస్ఎస్‌పి క్యాంపు పాఠశాల ఆవరణలో 45 మంది నాగసాధులతో నిర్వహించిన మహా రుద్రాభిషేకం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి సుమారు 40 వేలకు పైగా ప్రజలు వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, హుజూర్నగర్ మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, రుద్రాభిషేకం నిర్వాహకులు గజ్జి ప్రభాకర్, పోలిశెట్టి నరసింహారావు, ఓరుగంటి నాగేశ్వరరావు, ఎడ్ల విజయ్, కీత మల్లికార్జున్ బోనాల నారాయణరావు గుండా శ్రీనివాస్ ఏలూరి రాంబాబు బెల్లంకొండ వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

ధర నిర్ణయంలో దళారులదే ఇష్టారాజ్యం

- ప్రారంభం కానీ సీసీఐ.ధాన్యం కొనుగోలుకేంద్రాలు
- మద్దతు ధర అందక నష్టపోతున్న రైతులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



పత్తి,వరి ధాన్యం కొనుగోలు విషయంలో దళారులదే ఇష్టారాజ్యం అయ్యిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు దళారులు రైతులకు చెల్లిస్తున్న కొనుగోలు ధరలకు పొంతన లేకుండా పోయింది. ప్రభుత్వం పత్తి క్వింటాల్ రూ.7521లు మద్దతు ధర నిర్ణయించినప్పటికీ కొనుగోలుదారులు సిండికేటై రూ.6200లకే పత్తి కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో పత్తి సాగుచేసిన రైతులకు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. మొదట వర్షాలు సరిగా కురువకపోవడంతో ఒక్కో రైతు 2,3 సార్లు విత్తనాలు విత్తి ఆర్థికనష్టాలకు గురయ్యారు.తీరా పంట చేతికి వచ్చే సమయానికి తుఫాను వర్షం వెంటాడి సాగుచేసిన పత్తి చేను ఎర్రబారి చనిపోయేటట్టు చేసింది. ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో చనిపోయిన పత్తి ఒకేసారి పగలడంతో రైతు గత్యంతరం లేక దళారులు నిర్ణయించిన ధరకే అమ్ముకుంటున్నారు. ఇప్పటికే గ్రామాల్లో రైతులు మూడు దఫాలుగా పత్తిని ఏరారు. ధరకు అమ్ముకుందామంటే సీసీఐ కొనుగోలు ప్రారంభించకపోవడంతో ధర నిర్ణయించడంలో దళారులదే ఇష్టారాజ్యమైంది. తూకాలలో మోసం చేయడమే కాకుండా డబ్బుల చెల్లింపుల్లో సైతం వారే వారిదే పై చేయగా మారింది. రైతు ఇష్టం మేరకే క్వింటాల్ పత్తికి ఒక కిలో తరుగు తీస్తున్న వ్యాపారులు రైతుకు తెలవకుండా క్వింటాలుకు మూడు నుంచి ఐదు కిలోలు అదనంగా తూకం వేస్తున్నట్లు రైతులు ఆవేదన చెందుతున్నారు. తాము అమ్ముకున్న పత్తికి వెంటనే డబ్బులు చెల్లిస్తే నిర్ణయించిన ధర కంటే రూ.100 తక్కువ ఇవ్వడం వారం రోజులకు డబ్బులు చెల్లిస్తే రూ.6200 ఇవ్వడం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.వరి ధాన్యం విషయానికొస్తే ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.2320 ధర నిర్ణయించగా దళారులు రూ.1900 నుంచి రూ.2000కు మించికొనడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టే ప్రారంభించి కొనుగోలు చేపట్టకపోవడంతో దళారులు రైతులను దోచుకుంటున్నారు. మండలంలో గత మూడేళ్లుగా సరైన వర్షపాతం కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.గతేడాది వచ్చిన పంట దిగుబడిలో 50 శాతం పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేదు.ఎన్నికల కు ముందు కాంగ్రెస్ రైతు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు రూ.500లు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చింది.తీరా అధికారంలోకి వచ్చాక సన్నరకాలకు మాత్రమే బోనస్ ఇస్తామంటూ మాట మార్చింది.బయట మార్కెట్లో సన్న బియ్యం ధర రూ.6వేలు పలుకుతుంది.ప్రభుత్వం చెల్లించే మద్దతుధరతో పాటు బోనస్ కూడా తక్కువే అంటున్నారు. ఒక క్వింటాలు వడ్ల ను బియ్యంగా మారిస్తే 65 కిలోలు వస్తున్నాయి. 65 కిలోల బియ్యాన్ని విక్రయిస్తే రూ.3900 నుంచి 4000 వస్తున్న పరిస్థితి కనబడుతుంది.రైతుకు ప్రభుత్వం చెల్లించేది ఎంతని రైతులు వాపోతున్నారు.దీంతో రైతులు సన్న వడ్లను మార్కెట్‌కు తీసుకురావడానికి సుముఖంగా లేనట్టు తెలుస్తుంది.దొడ్డురకం వరి ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ఇచ్చే పరిస్థితి కనబడతలేదు.దీంతో రైతు పరిస్థితి అగమ్య గోచరంగా మారిందనే చర్చ జరుగుతుంది.

అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,రైతు దోనూరు నర్సిరెడ్డి



కాంగ్రెస్ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వరి ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలి.సన్నరకం వరి ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన ధర తోపాటు బోనస్ చెల్లించిన బయటి మార్కెట్ కంటే నష్టమే తప్ప లాభం లేదు.ప్రభుత్వ కొనుగోలుకేంద్రాలను వెంటనే ప్రారంభించాలి. ప్రభుత్వానికి వ్యవసాయ రంగంపై స్పష్టమైన అవగాహన లేదు.రుణమాఫీ రైతు భరోసా చెల్లింపుల్లో విధివిధానాలతోనే కాలాయాపన చేస్తుంది.

దళారులు ఆగడాలను అరికట్టాలి

జనిగల నర్సింహ- రైతు అల్లందేవి చెరువు



పత్తి,వరి ధాన్యం కొనుగోలు విషయంలో వ్యాపారుల ఇష్టారాజ్యమైంది.ధర చెల్లించడంలో కుమ్మక్కయ్యారు.రైతును నిలువన దోచుకుంటున్నారు.ఐదెకరాల పత్తి సాగు చేశాను.మొదట్లో వర్షాలు సరిగా కురవక పెట్టిన వ్యక్తులు మొలవలేదు.రెండు సార్లు విత్తనాలు పెట్టిన ఎకరానికి రూ .20వేల ఖర్చైంది.ఇప్పటికీ ఒక్క క్వింటాల్ పత్తి చేతికి రాలేదు.ప్రస్తుతం అతివర్షం పత్తి చేనును చంపేస్తుంది.పండిన పత్తి కొనే పరిస్థితి లేదు.దళారులు ఎంత అడిగితే అంతకు అమ్ముకోక తప్పడం లేదు.

కేబినెట్ నిర్ణయాల పట్ల ఉపాధ్యాయ, ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి

నవతెలంగాణ-భువనగిరి

ఐదు వాయిదాల కరువు భత్యం(డిఎ) పెండింగ్‌లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయడం, జీఓ317 సమస్యలపై దాటవేత వైఖరి పట్ల రాష్ట్రంలోని ఉపాధ్యాయులంతా తీవ్రంగా నిరసిస్తున్నారని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిర్యాల దామోదర్, ముక్కెర్ల యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డీఏ విడుదల చేస్తామని విడుదల చేయలేదని పేర్కొన్నారు.పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని, జీఓ 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్నారని తెలిపారు. అధికారంలోకొచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థికపరిస్థితిని అర్థం చేసుకుని పదినెలలుగా ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా ఓపిక పట్టామన్నారు. సగం మందికైనా నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తున్నందుకు సంతోషించామన్నారు.జీఓ 317 సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినందున సమస్యలన్ని సానుకూలంగా పరిష్కరిస్తారని ఆశించినవారికి కమిటీ సిఫార్సులు తీవ్ర నిరాశను కలిగించాయని పేర్కొన్నారు.భార్యాభర్తలు, ఆరోగ్య కారణాలతో బదిలీలకు జీఓలోనే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.స్థానికత కోల్పోయిన వారి గురించి నిర్ణయం చేయకపోతే కమిటీ వల్ల ఉపయోగం ఏంటని ప్రశ్నించారన్నారు.సీపీఎస్ రద్దు గురించి ఊసే లేదని పేర్కొన్నారు.రెండేండ్లుగా వేలాది బిల్లులు క్లియర్ కావడం లేదని పేర్కొన్నారు. వినిమయ ధరల సూచికి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతుందని పేర్కొన్నారు.కొన్నేండ్లుగా రాష్ట్రంలో ఈ ఆనవాయితీని పాటించడం లేదన్నారు. ఇవ్వాల్సిన సమయంలో ఇవ్వకుండా పండుగలప్పుడు కానుకలుగా ఇస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం మూడు వాయిదాలు బకాయి పడితే ఈ ప్రభుత్వం వచ్చాక మరో రెండు వాయిదాలు వచ్చి చేరాయని పేర్కొన్నారు. కనీసం రెండు వాయిదాల డిఎ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్న సందర్భంలో కేవలం ఒక్క వాయిదా డిఎ మాత్రమే విడుదల చేయటంతో ఉపాధ్యాయ,ఉద్యోగులు జీర్ణించుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం పెట్టే ఖర్చులన్ని పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డిఎలకే ఆర్థిక పరిస్థితి ఆటంకమౌతుందా అని యుయస్పీసి ప్రశ్నిస్తున్నదన్నారు.డీఏతో పాటు జీఓ 317 సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలన్నారు. ఇతర సమస్యల పరిష్కారం కోసం సీఎం హామీ ఇచ్చినట్లు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి సమస్యలన్నింటినీ కాలయాపన లేకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ-మోత్కూర్



వరి కోతలు ప్రారంభమై నెల రోజులు కావొస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు ప్రారభించాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరులో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, దళారులకు అమ్మి, రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నా, వరికోతలు దాదాపు సగం పూర్తి అయినా ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ లేదన్నారు.దీంతో దళారులు రైతులను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పసునూరి చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురిమేటి యాదయ్య పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో పోషించాల్సిన బాధ్యత కొడుకులదే

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత సంతానానిదేనని తహసీల్దార్ హరికృష్ణ తెలిపారు. హైదరా బాద్‌కు చెందిన మదర్‌థెరిస్సా సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద కొండూరు లోని సాయియాదాద్రి వాన ప్రస్థాశ్రమంలో ఆదివారం ఆశ్రయం పొందు తున్న వృద్ధులకు సమకూర్చిన రూ.3 లక్షలు విలువైన నిత్యావసర సరుకులు, దుప్పట్లు,ఇతర వస్తువులను ఆయన చేతుల మీదుగా పోలీస్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్‌తో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మదర్‌థెరిస్సా సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కిషోర్, ప్రధాన కార్యదర్శి ఎలీషా, డైరెక్టర్ సుధీర్, వృద్ధాశ్రమం నిర్వాహకుడు అశోక్‌కుమార్,ఐసీడీఎస్ ప్రాజెక్టు అదనపు సీడీపీఓ సమీరాభేగం, సూపర్‌వైజరు సువర్ణ, సామాజిక కార్యకర్తలు పర్నె శివారెడ్డి,సుక్క సుదర్శన్ పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళనకు మద్దతుగా ఉండాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

అడ్డగూడూర్ మండలం మానాయకుంటలో జరిగిన మూసీనది పునరుజ్జీవన కార్యక్రమానికి మద్దతుగా మానాయికుంట బిడ్జిపై ఏర్పాటు చేసిన సభకు శాలిగౌరారం మండలం మాదారం గ్రామం నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ జెడ్పీటీసీ నోముల వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్‌శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. మూసీ ప్రక్షాళనకు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తోటకూరి పరుశరాం,మాజీ ఎంపీటీసీ మామిడి నాగరాజు,ఇందనూరి శ్రీను,దొంతూరి యాదయ్య, గద్దపాటి సైదులు,బందెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రికి వచ్చే భక్తులకు ఇబ్బందుల్లేకుండా కృషి చేస్తున్నాం


- తమ హయాంలో ఇప్పటికే భక్తుల కోసం రూ.1.72కోట్ల ఖర్చు
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



కాంగ్రెస్ హయాంలో నరసింహస్వామి దర్శనం వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నామని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.ఆదివారం ఆ కుటుంబ సమేతంగా లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని ఆమె దర్శించుకున్నారు.అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం గుడిని మాత్రమే నిర్మాణం చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించడం మర్చిపోయారన్నారు.తమ అధికారంలోకి వచ్చిన వెంటనే భక్తుల మౌలిక సౌకర్యాలైన టాయిలెట్ నిర్మించామన్నారు.కనీసం కొబ్బరికాయ కొట్టడానికి కూడా భక్తులు వీల్లేదని ఆ సౌకర్యం కూడా కల్పించామన్నారు .ఎంతో విశ్వాసంతో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నామన్నారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులు కూడా ప్రారంభమయ్యాయని. ఇప్పటికే 12 కిలోలబంగారం కూడా సమకూరిందన్నారు.త్వరలోనే ఆ పనులు పూర్తి చేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆలయాలను పర్యట కేంద్రాలుగా గుర్తించి ఎక్కువ మంది వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇప్పటికే తమ హయాంలో రూ.1.72 కోట్లు ఖర్చు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించామని తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. గుట్టకు వచ్చిన మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా అర్చకుల ఆశీర్వచనంచేశారు. అనంతరం దేవస్థానం ఈఓ భాస్కరరావు మంత్రికి ప్రసాదాలు,జ్ఞాపికను అందజేశారు

విశాల భారతదేశం అంతటా ఎస్ఎఫ్ఐ దే విజయ



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి సంఘం ఎలక్షన్‌లో ఎస్ఎఫ్ఐ కూటమి చారిత్రాత్మక విజయాన్ని కైవసం చేసుకుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేశ్,కమ్మపాటి శంకర్ తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మతోన్మాద ఏబీవీపీకి, ఎన్ఎస్‌యూఐకి స్థానం లేదని మరోసారి నిరూపించిన హెచ్‌సీయూ యూనివర్సిటీ విద్యార్థులకు నల్లగొండ జిల్లా కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ గెలుపు పట్ల ఆదివారం జిల్లాకేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలో ఏ యూనివర్సిటీలో ఎలక్షన్లు జరిగిన విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ ప్యానల్ విజయదుదుంబి మోగించడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బొట్ట శివకుమార్, ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ ఉపాధ్యక్షుడు నవదీప్, కిరణ్, జోసెఫ్, స్పందన, సిరివెన్నెల,పల్లవి,మధు,శంకర్, సంపత్, సన్ని, విఘ్నేష్, వర్షిత్, చందు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ వంటావార్పు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకిలో ఆదివారం వెల్లంకి నుండి గుండ్రంపల్లి వెళ్లే రహదారి గుంతలమయంగా మారిందని, నూతన రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు నిరసనగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎస్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్ మాట్లాడుతూ 2003లో తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఈ రోడ్డు నిర్మించారన్నారు.ఇప్పటికీ 21 ఏండ్లుగా మరమ్మతులు చేయకపోవడంతో ప్రస్తుతం అది ప్రయాణించలేని స్థితికి చేరిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు మీర్జా ఫజల్‌బేగ్, డీఎస్పీ నాయకులు నకిరేకంటి నరేందర్, టీడీపీ మండల నాయకులు పోచబోయిన మల్లేష్, కుర్మ మహేందర్, జనసేన నాయకులు తుడి సంజయ్, మాజీ ఎంపీటీసీ బర్ల బాబురావు, ఆది జాంబవ యువజన సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల నరసింహ, ముసునూరు ప్రదీప్, అవనగంటి మల్లేష్, మల్లేష్, తీన్మార్ మల్లన్న టీం కాకి శ్రీకాంత్, గుర్రం మహేష్, బర్ల మహేష్, కూరేళ్ల శ్రవణ్ కుమార్, కూరెళ్ళనవీన్, నకిరేకంటి నాగరాజు, నకిరేకంటినితిన్, కాకి సురేష్, కాట్రేగు రాజు, నకిరేకంటి మధు, కాట్రేగుసాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

